# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 07, జూన్ 2024 | 16 పేజీలు


## ప్రత్యేకాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం



16వ పేజీలో...

## వర్షానికి నిలిచిపోయిన 25వేల టన్నుల బొగ్గు

లక్ష క్యూబిక్ మీటర్ల ఓసీకి అంతరాయం

సత్తుపల్లిలో 30 మి.మీటర్ల వర్షం



16 లో..



## దూసుకుపోతున్న.. తీన్మార్

నాలుగవ రౌండ్ పూర్తయ్యే సరికి తీన్మార్ మల్లన్నకు 18,565 ఓట్ల మెజార్టీ

ఎక్కువ సంఖ్యలో చల్లని ఓట్లు నమోదు

రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు

ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభం

నేడు వెలువడనున్న ఫలితం

ఖమ్మం / ప్రభాతవార్త

నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతుంది. ఈనెల 5న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమైంది. 96 టేబుల్స్ పై కౌంటింగ్ ప్రారంభించారు. ముందుగా బండిల్స్ కట్టి ఒక్క టేబుల్‌పై 1000 ఓట్లను లెక్కించారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల వరకు మొదటి ప్రాధాన్యత ఓట్లకు సంబంధించి మూడు రౌండ్లు కౌంటింగ్ పూర్తయింది. నాల్గవ రౌండ్ ను ప్రారంభించారు. మూడు రౌండ్ల కౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మెజార్టీతో దూసుకుపోతున్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి రెండవ స్థానంలో, బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి మూడో స్థానంలో కొనసాగుతున్నారు.





2వ పేజీలో...








## డిసిసిబి తాత్కాలిక చైర్మన్‌కు షాక్...!!

సమావేశాన్ని బాయికాట్ చేసిన డైరెక్టర్లు

డిమాండ్లు ఎజెండాలో పెడితేనే హాజరవుతాం

చైర్మన్, సీఈఓ ఒంటెద్దు పోకడలతో అంతా అస్తవ్యస్తం

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

ఖమ్మం డిసిసిబి కీలక సమావేశానికి హాజరుకాకుండా డైరెక్టర్లు బాయికాట్ చేసి తాత్కాలిక చైర్మన్‌కు షాక్ ఇచ్చారు. గురువారం జరగాల్సిన డిసిసిబి పాలక మండలి కీలక సమావేశం అనూహ్య పరిణామాలతో వాయిదా పడింది. ప్రస్తుత తాత్కాలిక డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు పాలక మండలంలోని డైరెక్టర్ల అభిప్రాయాలకు ఎంత మాత్రం విలువనివ్వకుండా అగౌరవంగా చూస్తున్నారని డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు.

8వ పేజీలో...




# దూసుకుపోతున్న తీన్మార్

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రతి రౌండ్ లోను కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆధిక్యతను కనపరిచారు. చల్లని ఓట్లు పెద్ద మొత్తంలో నమోదవుతున్నాయి. కొందరు గ్రాడ్యుయేట్స్ బ్యాలెట్ పత్రాల వెనుక భాగంలో రాయడం వారి అవగాహన లేని తనానికి నిదర్శనం అంటున్నారు.

12 జిల్లాల్లో 4,63,839 ఓట్లు ఉండగా మే 27న జరిగిన పోలింగ్లో 3,36,013 ఓట్లు పోలయ్యాయి. 96 టేబుల్స్ పై నాలుగు రౌండ్లు మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తున్నారు. మూడు రౌండ్లు లెక్కింపు పూర్తి అయ్యేసరికి తీన్మార్ మల్లన్న 18,878 కోట్ల మెజార్టీని సాధించారు. మూడు రౌండ్లు లెక్కింపు పూర్తి అయ్యేసరికి 23,784 చల్లని ఓట్లు నమోదు అయినట్లు సమాచారం. 2, 88,000 ఓట్లు లెక్కించారు. నాల్గవ రౌండులో 48,013 ఓట్లు లెక్కించాల్సి ఉంది. నాలుగు రౌండ్ పూర్తయ్యేసరికి తీన్మార్ మల్లన్న18,565 ఓట్ల మెజార్టీ లో మల్లన్నకు1,22,813 ఓట్లు రాగా, రాకేష్ రెడ్డికి1,04,248 ఓట్లు ప్రేమేందర్ రెడ్డి కి43,313 ఓట్లు గెలుపుకు కావలసిన కోట ఓట్లు1,55,095 రావలసి ఉండగా ఏ అభ్యర్థికి రాకపోవడంతో రెండవ ప్రాధాన్యత కోర్ల లెక్కించక ఎలిమినేషన్ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ దాసరి హరిచందన విలేకరులకు తెలిపారు.చెల్లుబాటైనా ఓట్లలో సగాని కంటే ఎక్కువ ఓట్లు పొందిన వారిని విజేతగా ప్రకటిస్తారు. లేని పక్షంలో రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేపడతారు. మూడవ రౌండ్ పూర్తయ్యేసరికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 1,06,234 ఓట్లు సాధించగా, టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి 87,356 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి కి 34,516 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థి అశోక్ కుమార్ కు 27,493 ఓట్లు వచ్చాయి. మూడు రౌండ్లు పూర్తయ్యేసరికి 2,64,216 ఓట్లు వ్యాల్యూడ్ అయ్యాయి. నాలుగవ రౌండ్లో టేబుల్ కు 500 ఓట్లు చొప్పున లెక్కిస్తున్నారు. 52 మంది అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఒక్కొక్క బ్యాలెట్ పేపర్ ను ఏజెంట్లకు చూయించి సదర అభ్యర్థి బాక్సులో పెడుతున్నారు. అధికారులు కౌంటింగ్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలప్పుడు రాహుల్ బొజ్జ, కలెక్టర్ దాసరి హరిచంద న, ఎస్పీ చందనా దీప్తి తదితరులు పర్యవేక్షిస్తున్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లకు సంబంధించి ఏది ఏమైనాప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, టిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి మధ్య పోటీ ఉంది. అభ్యర్థుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. నల్లగొండలో కౌంటింగ్ కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించడం లేదు. నాలుగో రౌండు పూర్తయ్యేసరికి స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ 29,697 ఓట్లు సాధించారు. ఫలితము రేపు వచ్చే అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగా తీన్మార్ మల్లన్నకు చల్లని ఓట్లు అధికంగా పడ్డట్లు తెలుస్తోంది. కొందరు గ్రాడ్యుయేట్లు జై మల్లన్న, మరికొందరు గ్రాడ్యుయేట్లు ఐ లవ్ యు తీన్మార్ మల్లన్న రాసి మరి ఓట్లు వేశారు. దీంతో ఎక్కువగా చల్లని ఓట్లు నమోదు అవుతున్నట్లు సమాచారం. అదేవిధంగా జై రాకేష్ రెడ్డి ఫోన్ పే నెంబర్లు వంటి తప్పుడు రాతలతో ఓట్లు వేశారు. అభ్యర్థుల గెలుపు ఓటములపై చల్లని ఓట్ల ప్రభావం చూపుతుంది. బ్యాలెట్ పేపర్లపై ఏ విధమైన రాతలు రాయకూడదు. ఒకవైపు కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి రిటర్నింగ్ ఆఫీసర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. టిఆర్ఎస్ గెలుపును అడ్డుకునేందుకు తప్పుడు మార్గాలు అవలంబిస్తున్నారని ఆరోపించారు. ఏజెంట్ సంతకం లేకుండానే కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీ సాధించారని ప్రకటించడం సరైంది కాదన్నారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆరోపించారు. టిఆర్ఎస్ అభ్యర్థి ఆరోపణలపై కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న స్పందించారు. ఓటమిపాలవుతున్నామని భయంతో టిఆర్ఎస్ నేతలు రిటర్నింగ్ ఆఫీసర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని టిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారనితీన్మార్ మల్లన్న అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఫ్రెస్టేషన్లో ఉన్నారన్నారు. కాంగ్రెస్పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బోగస్ ఓట్లతో గెలుపొందాలని టిఆర్ఎస్ నేతలు కుట్రలు పన్నుతున్నారు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విపరీతంగా డబ్బు ఖర్చుపెట్టి గెలుపొందాలని ప్రయత్నించారన్నారు.50 శాతం ఓట్లు ఎవరికి రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రారంభించి ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టారు. నేడు ఫలితము వెలువడనుంది.



## రేగుబల్లిలో తొలగిన విద్యుత్ సమస్య

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో గత కొన్ని నెలలుగా నెలకొని ఉన్న విద్యుత్ సమస్యను దుమ్ముగూడెం విద్యుత్ శాఖ అధికారులు గురువారం తీర్చారు. గత కొన్ని నెలల క్రితం తుఫాన్ వల్ల రేగుబల్లి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. విద్యుత్ శాఖ అధికారులుప్రత్యామ్నాయంగా వేరే ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసిన తరుచూ కరెంటు సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యలను గ్రామస్తులు దుమ్ముగూడెం విద్యుత్ శాఖ మోహన్‌రెడ్డి దృష్టికి గత కొన్ని రోజుల క్రితం ఏఈ మోహన్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి గ్రామంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం నిర్మించి విద్యుత్ పునరుద్దరించారు. దీంతో గ్రామస్తులు తమకు కరెంటు కష్టాలు తొలగాయని హర్షం వ్యక్తం చేశారు.

## మండలంలో బడి బాట ప్రోగ్రాం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



ప్రాథమికోన్నత పాఠశాల సోంపల్లి హెచ్ఎం, స్టాఫ్, వీఒ, ఏపీపీసీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులతో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద పండుగ రాములు హాజరైయ్యారు. వారి చేతుల మీద బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల పరిధిలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్చే కార్యక్రమం గురించి చర్చించారు. అందరూ కలిసి ర్యాలీ నిర్వహించి అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది. అలాగే రోజువారి కార్యక్రమంలో అందరూ భాగస్వాములై బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ తోకల అనిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ పంపిణీ

**కోదాడ ప్రభాతవార్త:**



పట్టణంలోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతున్న ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరానికి పట్టణానికి చెందిన రియల్ వ్యాపారి షేక్ ఆదాం గురువారం రెండు వాలీబాల్‌లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినంద నీయమని, క్రీడాకారులు ప్రోత్స హించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు శిక్షణ శిబిరం ద్రోహద పడుతుందని, ప్రతి ఒక్కరు ఈ క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్య త్తులో కూడా తప్పనిసరిగా తన వంతు కృషి ఉంటుందని ఈ సంద ర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ ఎసిస్టెంట్ మేనేజర్ చెరుకు అశోక్, మంద శ్రీనివాసరావు, రామిశెట్టి రంగారావు, న్యాయవాది ఈదుల కృష్ణయ్య, అలెక్స్, పాముల భాస్కర్, నాయుడు, బీముల వెంకటేశ్వర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కు పంపిణీ

**మునగాల ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన మాదాసు సైదయ్య మృతి చెందడంతో ప్రమాద భీమా చెక్కును అతని భార్య జానమ్మకు అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్త మాదాసు సైదయ్య పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పని చేసేవారన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందడంతో పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నందువలన పార్టీ ద్వారా ప్రమాద బీమా నుండి వచ్చిన రెండు లక్షల చెక్కును భార్య జానమ్మకు చెక్కును అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్రా సత్యనారాయణ రెడ్డి, నూకమల్ల రామకృష్ణ, లక్ష్మయ్య, ఇంద్రశేఖర్ రెడ్డి, నాగయ్య, నరసయ్య, ఉపేందర్, సతీష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ ప్రభాతవార్త:**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన నిర్వహించే కోదాడ కోర్టులలో నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఇన్చార్జి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్యాం కుమార్ కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న కేసులలో కక్షిదారులు రాజీ పడడం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. లోక్ అదాలత్ నిర్వహణకు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులు నాళం రాజన్న, తాటి మురళీలను, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, 1వ, 2వ అదనపు కోర్టులకు గాను న్యాయవాదులు ఆవుల మల్లికార్జున రావు, అర్వపల్లి పవన్‌లను ఆయన నియమించారు. సభ్యులుగా నియమితులైన వారు లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో కోర్టు సిబ్బందికి సహకరించాలని ఆయన ఆదేశాలు జారీ చేసారు.

## తాడువాయి తండాలో బడిబాట

**మునగాల ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తాడ్వాయి తండాలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులు గోపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా తాడువాయి తండలో విద్యార్థులచే ర్యాలీ తీసి ప్రభుత్వ బడి విధి విధానాలను ప్రజలకు వివరిస్తూ తెలియజెప్పారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే ఆర్థిక భారం లేక పోవడంతో పాటు చక్కటి విద్యాభ్యాసం ఉచిత విద్య పుస్తక పంపిణీ పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల బలోపేతం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ రాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న భద్రాద్రి వాసులు

**-మతిస్థిమితం లేని యాచకుడికి సహాయం**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**



భద్రాచలంలో గత కొంత కాలంగా మతి స్థిమితం లేక యాచిస్తూ జీవిస్తున్న వ్యక్తికి గురువారం భద్రాచలంకు చెందిన వ్యక్తులు సహకారం అందించారు. యాచకుడికి అతనికి స్నానం చేయించి నూతన వస్త్రాలు ధరింపజేశారు. అనంతరం అతనికి ఆహారం పెట్టించి కూనవరం రోడ్డులో గల సరోజిని వృద్ధాశ్రమంలో చేర్పారు. కాగా ఆ వ్యక్తి గురించి పూర్తిస్థాయిలో ఆరా తీయగా మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన శేఖర్‌గా గుర్తించారు. శేఖర్‌ను గుర్తించి స్నానం చేయించడమే కాకుండా నూతన వస్త్రాలు కొనుగోలు చేసి అతన్ని వృద్ధాశ్రమంలో చేర్చడానికి భద్రాచలంలోని చేతన మీసేవ కేంద్రం నిర్వాహకులు భుక్యా రంజిత్ నాయక్, మండలపల్లి రమేష్, నాగేంద్రబాబు, బీమ్ సింగ్‌లు సహకారం అందించారు. అదేవిధంగా వృద్ధాశ్రమం నిర్వాహకుడు రఫీకి రూ.1500 అందజేశారు. ఈ సందర్భంగా వీరిని భద్రాచలం పట్టణ ప్రముఖులు అభినందించారు.

# అద్దెకు ఉన్న ఇంట్లోనే చోరీకి పాల్పడిన వ్యక్తి

## - అరెస్టు చేసిన టూటౌన్ పోలీసులు



కొత్తగూడెం క్రైం, జూన్ 6 - (ప్రభాతవార్త): తాను అద్దెకు ఉంటున్న ఇంట్లోనే చోరీకి పాల్పడిన వ్యక్తిని కొత్తగూడెం టూటౌన్ పోలీసులు పట్టుకున్నారు. గత 15 నెలల క్రితం ఫిబ్రవరి నెల 2023లో కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్‌సీబీ నగర్‌లో నివాసంముండే మనోహర్‌బాబు అనే వ్యకినత తన ఇద్దరు పిల్లలు ఒకరు అమెరికాలో, ఒకరు బెంగుళూరులో ఉండటంతో వృద్ధ దంపతులు ఇంటి వద్దనే ఉన్నారు. వారి ఇంటిపై భాగంలోని పోర్షన్‌లో మహవీర్ అనే వ్యక్తి కుటుంబంతో సహా గత నాలుగు సంవత్సరాలుగా అద్దెకు ఉంటున్నాడు. వృద్ధ దంపతులతో స్నేహంగా, సన్నిహితంగా ఉంటూ వారి ఇంటికి వేసే రెండవ తాళం తాళపు చెవిని దొంగిలించి అదును చూసి వారు ప్రతీ రోజు గుడికి పూజకు వెళ్తారని, భావించి రాత్రి పూట వారు టెంపుల్‌కి వెళ్లిన సమయంలో వారికి అనుమానం రాకుండా సదరు మహవీర్ ఆ ఇంటి తాళం తీసి వారి ఇంట్లోని బీరువాలో ఉన్న సుమారు 117 గ్రాముల బంగారు ఆభరణాలైన నక్లెస్, చైన్, నాలుగు గాజులు దొంగిలించి వాటిని తన ఇంట్లో దాచిపెట్టుకున్నాడు. అయితే మనోహర్‌బాబు అత్యవసరంగా పని నిమిత్తం తను, తన భార్య తెల్లవారు జామునే అమెరికాకు వెళ్తూ వారి ఇంట్లోని నగలు లేకపోవడంతో చోరీకి గురైనట్లు భావించి హడావుడిగా వెళుతూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. తన స్నేహితుడిని ఫిర్యాదు చేయాలని చెప్పడంతో వారు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేస్తుండగా సదరు మనోహర్‌బాబు అమెరికా నుంచి రాగా వారి నుంచి పూర్తి సమాచారం తెలుసుకొని దర్యాప్తు ముమ్మరం చేయగా వారి ఇంటిపైన ఉంటున్న మహవీర్ అనే వ్యక్తి ఆ ఇంట్లో దొంగతనం చేశారని అట్టి వస్తువులను గురువారం అమ్మడానికి వెళ్తున్న క్రమంలో పోలీసులు చాకచక్యంగా గోధుమవాగు బ్రిడ్జి వద్ద పట్టుకొని అతన్ని విచారించగా దొంగతనం చేసింది తానే అని ఒప్పుకోగా అతని వద్ద నుంచి బంగారు ఆభరణాలను రికవరీ చేశారు. అతని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం జైలుకు పంపించడం జరిగింది. ఈ సొమ్ము విలువ రూ.7.60 లక్షలు ఉంటుందని సీఐ రమేష్ వివరాలను వెల్లడించారు.

# నేరాలు-దారుణాలు

## అంగన్‌వాడీ పాఠశాలలో చోరీ

నేలకొండపల్లి, జూన్ 6 (ప్రభాతవార్త): మండ్రాజుపల్లికొత్తూరు గ్రామం నందు గల అంగన్‌వాడీ పాఠశాల నందు బుధవారం రాత్రి చోరీ జరిగిందని గ్రామస్తులు చెప్పారు. సదరు అంగన్‌వాడీ పాఠశాలలోని గ్యాస్ సిలెండర్ , వంటపాత్రలను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకు పోయినట్లు వారు చెప్పారు.

## మోదీతోనే దేశ ప్రగతి సాధ్యం


### - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్



కొత్తగూడెం, జూన్ 6 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలో 8 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ విజయంఅందరి సమిష్టి కృషి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. ఔర్ ఏక్ బార్ మోదీకా సర్కార్ అంటూ దేశవ్యాప్తంగా మళ్లీ బీజేపీ సారధ్యంలో ఎన్‌డీఏ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేయడం జిల్లా పార్టీ ఆఫీస్‌నుంచి బాబూక్యాంప్, విద్యానగర్, పోస్టాఫీస్, బస్టాండ్, రైల్వే స్టేషన్,



సూపర్‌బజార్, బూడిదగడ్డ మీదుగా మెయిన్ ఆస్పత్రి వరకు భారీ విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. ముందుగా పోస్టాఫీస్ సేంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... పార్టీ అధిష్ఠానం రాష్ట్ర నాయకత్వంపై పెట్టిన గురుతర బాధ్యతలను అందరూ సక్రమంగా నిర్వహించారని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్, రాయుడు నాగేశ్వరరావు, సుజాతనగర్ మండల అధ్యక్షుడు భూక్యా రాజేష్, కొమ్ము వంశీ, ఎండీ సలీం, విద్యాసాగర్, గాంధీ, కిరణ్, సాంబ గౌడ్, వేణు, రవిచందర్ పాల్గొన్నారు.

# అనాథ శవానికి అంత్యక్రియలు

## మానవత్వం చాటుకున్న బాలు చారిటబుల్ ట్రస్ట్



ఖమ్మం, జూన్ 6, (ప్రభాతవార్త): ఖమ్మం నగరంలోని ప్రకాష్‌నగర్ వైకుంఠదామం లో బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఖమ్మంనగరంలోని త్రీటౌన్ ఏరియాలో గురువారం బిక్షాటన చేసే కురువృద్ధుడు రోడ్డు పక్కన చనిపోయి ఉన్నాడనే స్థానికులు తెలిపిన సమాచారం మేరకు బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాలు స్పందించి ఆనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. బాలు చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను స్థానికులు అభినందించారు. మానవత దృక్పథంతో ఆనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం గొప్ప విశేషమని, మానవసేవే మాధవ సేవ అని కష్టాల్లో ఉన్న వారికి అప్పన్న హస్తం అందివ్వడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. అంత్యక్రియలు నిర్వహించిన వారిలో ట్రస్ట్ సభ్యులు పంది వేణు, కె.కాశయ్య, గట్టికొండ చుక్కయ్య, కె.సైదులు, పడిశాల వీరస్వామి, సీతారాములు, కోటయ్యలు పాల్గొన్నారు.

# గ్రూప్I ప్రిలీమ్స్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి: సీఎస్



కొత్తగూడెం కలెక్టరేట్, (ప్రభాతవార్త): గ్రూప్1 ప్రిలిమినరి పరీక్షను పటిష్టంగా నిర్వహించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)శాంతికుమారి అన్నారు. గ్రూప్1 ప్రిలీమ్స్, వానాకాలం పంట సీజన్, విత్తనాలు - ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై రాష్ట్రస్థాయిలో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎస్ శాంతికుమారి, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, అదనపు కలెక్టర్ విద్యాచందన పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎస్ మాట్లాడుతు జూన్9న ఉదయం 10.30 నుంచి 1గంట వరకు నిర్వహించే గ్రూప్1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. శుక్రవారం జిల్లాకు పరీక్ష సామగ్రి, ప్రశ్నాపత్రాలు చేరకుంటాయని వాటి భద్రతకు స్ట్రాంగ్‌రూంలను సిద్ధం చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయాలన్నారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. స్ట్రాంగ్ రూంల నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల తరలింపు, పరీక్షా కేంద్రాల నుంచి రిసెప్షన్ కేంద్రాలకు జవాబు పత్రాలను తరలించే సమయాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పోలీసు బందోబస్తు నడుమ ప్రశ్నాపత్రాలను లైజనింగ్ అధికారులకు, రిసెప్షన్ కేంద్రాల్లో అధికారులకు అందించాలన్నారు. వానాకాలం పంట సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీయాక్టు కింద కేసులను నమోదు చేయాలన్నారు. వ్యవసాయ రంగం నిపుణుల సూచనలు, సలహాలకు రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టంను వినియోగించుకోవాలన్నారు. తాగునీటి సరఫరాను నిరంతరం పరిశీలించాలన్నారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరా స్థితిగతులను పరిశీలించి నివేదికను సమర్పించాలని సీఎస్ సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతు జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్ నియంత్రణకు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్రూప్1 పరీక్షా పత్రాలను భద్రపరించేందుకు స్ట్రాంగ్‌రూంను పరిశీలించి, పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ రహమాన్, డీఈవో వెంకటేశ్వరాచారి, వ్యవసాయ అధికారి బాబురావు, పాల్గొన్నారు.

# ఉచిత కార్పొరేట్ విద్యకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

నిడమనూరు, జూన్ 06, (ప్రభాతవార్త): నిడమనూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 2023- 24 సంవత్సరానికి గాను 10వ తరగతి పూర్తి చేసుకున్న నలుగురు విద్యార్థినులు ప్రభుత్వం అందించే కార్పొరేట్ కాలేజీలో ఉచిత విద్య పథకానికి ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి రెండు సంవత్సరాల ఇంటర్ విద్య, ఎంసెట్, నీట్ కోచింగ్‌తో పాటు ఉచిత హాస్టల్ సౌకర్యం అందించనున్నారు. వీరిలో సపావత్ హారిక, సమ్రీన్‌లు హైదరాబాద్‌లోని శ్రీచైతన్య కళాశాలకు, ఇంద్రపల్లి శృతి, చిత్రం మానస నల్లగొండలోని గీతాంజలి కళాశాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.




## 5 నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**-ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు కాంట్రాక్ట్ కార్మికుల నిరసన**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సీఐటీయూ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ముందు కార్మికులకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి మాట్లాడుతూ .. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొత్త కాంట్రాక్టర్ వచ్చిన దగ్గర నుంచి కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గత ఐదు నెలల నుంచి వేతనాలు లేకుండా కార్మికులు ఎలాపనిచేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు విడుదల చేయాలని గత ఫిబ్రవరి నెలలో ధర్నా నిర్వహించగా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ ద్వారా ఐటిడిఏ పీవో జీతాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారని ఆ హామీ నేటికి అమలు కాలేదని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి ఐదు నెలల పెండింగ్ వేతనాలు ఇస్తేనే కార్మికులు పనిలోకి వెళ్తారని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం హాస్పిటల్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు హాస్పిటల్ ఆర్ఎంవో రాజశేఖర్‌తో చర్చలు జరపగా ఈ నెల 9వ తేదీ నాటికి పెండింగ్ ఐదు నెలల జీతాలపై అధికారులతో మాట్లాడి ఎకౌంట్‌లో వేస్తామని సూపరింటెండెంట్ ఎం.రామకృష్ణ హామీ ఇచ్చారు. అనంతరం కార్మికులు సమ్మె నోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీయం పట్టణ కార్యదర్శి స్వామి సంఘీభావం తెలపగా, సీఐటీయూ సీనియర్ నాయకులు బండారు శరత్‌బాబు, వై.వీ.రామారావు. పీ.సంతోష్‌కుమార్, ఎన్.నాగరాజు, భూపేందర్, ఉబ్బా రమా, కృష్ణ, శ్రీకాంత్, రమాదేవి, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో బడిబాట

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం దుమ్ముగూడెం మండలంలో గురువారం పలు గ్రామాల్లో నిర్వహించారు. బడి ఈడు కలిగిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని బడిమానివేసిన పిల్లలందరికి ప్రత్యేక శ్రద్ధతో పాఠశాలలో చేర్పించాలనే ఉద్దేశంతో ఈ బడిబాట కార్యక్రమాన్ని పలు గ్రామాల్లోని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు చేపట్టారు. మహాదేవపురం గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవలం వసంతరావు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్య కోసం అన్ని సౌకర్యాలను చేపట్టిందని, పాఠ్య పుస్తకాలు లేని పాఠ పుస్తకాలు, నోట్ బుక్స్, స్కాలర్‌షిప్, యూనిఫాం, రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని, ప్రతి విద్యార్థిని పాఠశాలల్లో చేర్పించాలని ఈ సందర్భంగా తెలిపారు. బడిబాటకు సంబంధించిన ప్రతిజ్ఞను గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్లూరి జయబాబు, పొడియం నాగేశ్వరరావు, చీమల మంగయ్య, తెల్లం చిన్నక్క, నరేష్, గ్రామస్తులు వీరమ్మ, సీతయ్య, సోడి సమ్మయ్య, కల్లూరి వెంకటేష్, పలువురు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనగరంలో ఉచిత వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఈ నెల 9వ తేదీ ఆదివారం భద్రాచలం సూర్య హాస్పిటల్ డాక్టర్లు పవన్‌రెడ్డి, గీతాపావని ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు భద్రాచలం పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు లయన్ గాదె మాధవరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీనగరంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పక్కనే ఉన్న కిడ్స్ పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఈ వైద్యశిబిరంలోని డా.గీతాపావని (నెఫ్రాలజీ, పిడియాట్రిక్) కిడ్నీ సంబంధిత వ్యాధులు, డయాలసిస్ సంబంధించిన వైద్యం, మూత్ర సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని డా.పవన్‌రెడ్డి ఎం.డీ (షుగర్, థైరాయిడ్, బీ.పీ,ఆస్తమా, కీళ్లనొప్పులు, గ్యాస్ట్రబుల్, లివర్ సమస్యలు, డెంగ్యూ, మలేరియా) వంటి వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నట్లు ఈ వైద్యశిబిరాన్ని దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైద్య పరీక్షల అనంతరం ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ వైద్యశిబిరంలో మరికొంతమంది నిపుణులైన వైద్యులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## తపాలా శాఖలో వీర్రాజు సేవలు మరువలేనివి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



లక్ష్మీనగరంలోని తపాలాశాఖలో ఏబీపీఎంగా పనిచేస్తున్న శిరపు వీర్రాజు గత 45 సంవత్సరాలుగా తపాలా శాఖలో సేవలు అందించి బుధవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సబ్ పోస్టు కార్యాలయం వద్ద గురువారం వీర్రాజుకు తపాలా శాఖ సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీఎం ప్రసాదరెడ్డి మాట్లాడుతూ .. గత 45 సంవత్సరాలుగా తపాలా శాఖలో సేవలు అందించిన వీర్రాజు సేవలు మరువలేనివని ఆయన అన్నారు. తపాలా శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించాడని, ప్రజల్లో మంచిపేరు సంపాదించుకున్న వీర్రాజు పదవి విరమణ అనంతరం మిగిలిన జీవితాన్ని సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బందికి పదవి విరమణ పొందిన వీర్రాజును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెయిల్ వర్సిల్ దుర్గాప్రసాద్, సీనియర్ తపాలా ఉద్యోగులు కోటిరెడ్డి సాగర్, పలువురు తపాలా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జనహిత ఫౌండేషన్ ద్వారా అవగాహన సదస్సు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలో జనహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివాసీ ప్రజలకు విద్యఆరోగ్యం సామాజిక విలువలపై గురువారం ఒక అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు బొర్రం వీరభద్రం, ఉద్యోగస్తులు, ఏటీడీవో పూనెం నర్సింహారావు, మడకం మోతీరు, కారం సర్వేశ్వరరావులు పాల్గొని మాట్లాడుతూ .. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలని ఆదివాసీ పిల్లలను విద్యలో ముందు ఉండేలా ఉన్నత చదువులను చదివించుకోవాలని, ఉన్నత విద్య ఉంటే అన్ని రంగాల్లో రాణించవచ్చునని, ఆదివాసీల్లో ఉన్న మూడనమ్మకాలను తొలగించుకుని ప్రస్తుత కాలంలో ముందుకు పోవాలని వారు పిలుపునిచ్చారు. విద్యలేనివాడు వింత పశువు అని, మనిషి అభివృద్ధి మూలస్థంభం అని, వారు ఆదివాసీలకు అవగాహన కల్పించారు. చాలా మంది ఆదివాసీల పిల్లలు విద్యలో రాణించకపోవడం వల్ల అన్ని విధాలుగా నష్టపోతున్నామని విద్యఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చేయవద్దని, మూడ నమ్మకాలను తొలగించుకోవాలని వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం పిచోడి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు పాయం వెంకటరత్నం, పీఈటీ హరికృష్ణ, రేసు ఆదినారాయణమూర్తి, కొర్సా రామచంద్రయ్య, తెల్లం రామకృష్ణయ్య, కణితి ముత్తయ్య, జనహిత ఫౌండేషన్ సభ్యులు, గ్రామపటేల్ కల్లూరి ప్రసాద్, పలువురు గ్రామపెద్దలు, ఆదివాసీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చింతవాగుపై రోప్ వే నిర్మాణం

చర్ల ప్రభాతవార్త:



తెలంగాణ సరిహద్దు ఛత్తీస్‌ఘఢ్‌లోని పామేడు ధర్మారం గ్రామాలకు మధ్యలో గల చింతవాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో వర్షాకాల సీజన్ ప్రారంభం అవడంతో ప్రజా రవాణా భద్రతా పరమైన కారణాల దృష్ట్యా సిఆర్‌పిఎఫ్ 151 బెటాలియన్ ఆధ్వర్యంలో ఐటిబిటి సహకారంతో చింతవాగుపై రోప్ వేను నిర్మించారు. ఈ రోప్ వేను గురువారం సిఆర్‌పిఎఫ్ అధికారులు ప్రారంభించారు. వర్షాకాలంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఈ రోప్ వేను నిర్మించడం జరిగిందని తెలిపారు.

## వైభవోపేతంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం, గో పూజ, గో సేవా కార్యక్రమాలు

సారపాక, ప్రభాతవార్త:



మండలంలోని సారపాక తాళ్ళగొమ్మూరు సత్యనారాయణ స్వామి ఆలయంలో డాక్టర్ వేదాంతం గోవిందా రామానుజాచార్యులు వెంకటేశ్వర స్వామి పీఠాదిపతుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం, గో పూజ, గో సేవా నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారు మాట్లాడుతూ.. హిందూ ధర్మం ఏ విధంగా కాపాడాలో భక్తులకు వివరించారు. రాబోయే రోజులలో హిందూ బంధువులు అందరూ కలిసి పని చేయవలసిన ఆవశ్యకత ఉందని, అలాగే శ్రీ సత్యనారాయణ స్వామివారి ఆలయం కూడా రాబోయే రోజులలో అభివృద్ధి జరుగుతుందని స్వామి జీ తెలియజేశారు. స్వామివారి ఆలయ అభివృద్ధి కోసం తమ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ మహాసంఘ్ భారత్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రమణీయంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం రమణీయంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# తాటిచెట్లు నరికిన వారిపై కేసు నమోదు చేయాలి

*నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త*

దుగ్గొండి మండలం పొనకల్ గ్రామంలో తాటిచెట్లు అక్రమంగా నరికిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట ఆబ్కారి సిఐ నరేష్ రెడ్డికి మోకుదెబ్బ ఆధ్వర్యంలో గురువారం ఫిర్యాదు చేశారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కులాలలో గౌడ కులస్తుల వృత్తి అత్యంత ప్రమాదకరమైనదన్నారు. నిరంతరం చస్తూ బతుకుతున్న గౌడ్ వృత్తి సంబంధమైన తాటి, ఈత చెట్లను అభివృద్ధి పేరుతో, రోడ్డు వెడల్పు, చెరువు కట్టల మరమ్మత్తుతో విచ్చలవిడిగా నరికి వేస్తున్నారని ఆరోపించారు. దీనికి తోడు గ్రామీణ ప్రాంతంలో ఇష్టారాజ్యంగా ప్రభుత్వం బెల్టు షాపులను అనుమతులు ఇవ్వడం వల్ల గౌడ్‌లకు కల్లు అమ్ముకునే పరిస్థితి లేదని ఆయన ఆవేదన



వ్యక్తం చేశారు. పాలకుల స్వార్థపూరిత ఆలోచన వల్ల కల్లుగీత పరిశ్రమ ఉనికి లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే పాలకులకు గౌడ కులస్తులు గుర్తుకు వస్తారని, అనంతరం మరచిపోతున్నారన్నారు. తాటిచెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని, లేనిచో పెద్ద ఎత్తున గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని రమేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు గుండెబోయిన కోటి గౌడ్, దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, ఉపాధ్యక్షులు గుండెబోయిన రమేష్ గౌడ్, ఎంపిటిసి బండి జగన్నాథం గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు బోమ్మగాని సదానందం గౌడ్, పొనకల్ గౌడ్ సంఘం అధ్యక్షులు పిల్లల సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బండి రాజయ్య గౌడ్, బొట్టు పెద్ద మనిషి బొమ్మగాని రవీందర్ గౌడ్, బొమ్మగాని రాజయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు, కార్యదర్శి బొమ్మగాని సుధాకర్ గౌడ్, డైరెక్టర్‌లు గాజర్ల బుచ్చయ్య గౌడ్, బురగాని సుమన్ గౌడ్, బొమ్మగాని సారంగపాణి గౌడ్, బండి గావాస్కర్ గౌడ్, మడిపెల్లి వినయ్ గౌడ్, ముత్యాల వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఆమోదించాలి

*నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధర్మసమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఆమోదించాలని నర్సంపేట మండల అధ్యక్షులు సంగాల శివకృష్ణ అన్నారు. గురువారం ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ధర్మసమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత రాష్ట్ర చిహ్నాం మార్పును ఆహ్వానిస్తూ ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర చిహ్నాం రూపొందించం జరిగిందన్నారు. ధర్మసమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది బీసీ, ఎస్టీ, ఎస్సీ ప్రజల వారసత్వ ప్రేరణను కొనసాగించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ధర్మసమాజ్ పార్టీ రూపొందిని తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఆమోదించాలని మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో స్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన షాపు యజమానులు నిబంధనలు పాటించాలి

*నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త*



విత్తన, పురుగు మందులను విక్రయిం చే యజమానులు ప్రభుత్వ నియమనిబంధనలకు లోబడి రైతులకు విక్రయిచాలని టాస్క్‌ఫోర్స్ ఏడీఏ నగేష్ అన్నారు. గురువారం జిల్లా స్థాయి విత్తన టాస్క్ ఫోర్సు బృందం నర్సంపేట పట్టణంలోని విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పట్టణంలో ఉన్న అన్ని విత్తన దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టార్స్‌ను విత్తన నిల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు ఇచ్చారు. అదికృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు తీసుకొనే సమయంలో రశీదు తప్పనిసరిగా తీసుకొని రశీదు, విత్తన ప్యాకెట్‌ను విధిగా భద్రపరుచోవాలని తెలిపారు. డీలర్లు, రైతులకు పూర్తి వివరాలతో బిల్లు ఇవ్వాలని, ఎంఆర్‌పి ధరలకే విత్తనాలు విక్రయించాలని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఏడీఏ నగేష్, నర్సంపేట ఏడీఏ సురేష్, వేణు, విజయ్, టీ.క్రిష్ణకుమార్, ఏఈవో నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ధి డిపాజిట్ పథకాన్ని సద్వినియోగ పరుచుకోవాలి

*నల్లబెల్లి, జూన్ 6, ప్రభాతవార్త*



తెలంగాణ దశాబ్ధి డిపాజిట్ పథకంలో ప్రతి వ్యక్తి భాగస్వామ్యమై సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కేంద్ర బ్యాంక్ నోడల్ అధికారి స్రవంతి పిలుపునిచ్చారు. నల్లబెల్లి మండల కేంద్రంలో గురువారం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్‌లోని తెలంగాణ దశాబ్ధి డిపాజిట్ పథకానికి సంబంధించిన కరపత్రాన్ని బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన కోసం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక బ్రాంచ్ మేనేజర్ నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా సహకార కేంద్ర బ్యాంకులోని దశాబ్ధి డిపాజిట్ పథకం పేరుతో నూతన పథకాన్ని ప్రారంభించింది. బ్యాంకులో డిపాజిట్ చేసిన డబ్బులకు అత్యధిక వడ్డీ రేటు 8.10 శాతంతో కాల పరిమితిని బట్టి బ్యాంకు ఖాతాదారునికి చెల్లించబడుతాయని ఆమె పేర్కొన్నారు. అత్యధికంగా ఐదు లక్షల వరకు డిపాజిట్ సౌకర్యం నెలవారితో పాటు మూడు నెలలకు ఒకసారి వడ్డీ సౌకర్యం కల్పించబడిందన్నారు. ఈ అవకాశం సెప్టెంబర్ ఒకటి 2024 వరకు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని నల్లబెల్లి మండల ప్రజలతో పాటు డిసిసిబి బ్రాంచి పరిధిలో గల మండలాల ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

*దుగ్గొండి, జూన్ 6, ప్రభాతవార్త*



మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండలంలోని గుడ్డెల్లుగులపల్లి, చంద్రయ్యపల్లి, గ్రామాల్లో వన నర్సరీ డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనంను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాభోయే వర్షాకాలంలో ప్రతి ఒక్కరికి మొక్కలను ఇచ్చే విధంగా చేయాలన్నారు. డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనంను పరిశీలించారు. కంపోస్టు ఎరువులు తయారయ్యే విధానం గురించి తెలుసుకున్నారు. అనంతరం అన్ని రకాల మొక్కలను పెంచుతున్నారు. వన సేవకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, నరేష్, రజిని పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## బడిబాటలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు





*బోనకల్, జూన్ 06, ప్రభాతవార్త*

ప్రతి రోజు విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ఆప్డేట్ చేయించి బడికి రాని పిల్లలను గుర్తించి బడిబాట కార్యక్రమం ద్వారా బడిలో చేర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశించారు. ఈ మేరకు మండలంలోని కలకోట, బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ సిబ్బందితో కలిసి గురువారం ఉదయం బడిబాటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 6 తేదీ నుంచి 19 వరకు ప్రభుత్వం నిర్దేశించిన అంశాలను రోజువారీ కార్యక్రమ లక్ష్యాల సాధన దిశగా సిబ్బందితో కలిసి అంతా కృషి చేస్తున్నామన్నారు. కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పాఠశాలలకు మౌలిక వసతులను కల్పిస్తూ మెరుగైన ఫలితాల సాధనలో చేయూతనిస్తుందన్నారు. మండలంలోని ప్రాథమికొన్నత పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అనుభవం కల అధ్యాపకులకే అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కొంతకాలంగా డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. బోధన అభ్యసన ప్రక్రియలో బట్టి కొట్టే విధానం కాకుండా పరిశీలనతో కూడిన వృత్యంతర గుణాత్మకమైన విద్యను అందించుటకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కలకోట, బ్రాహ్మణపల్లి ప్రధానోపాధ్యాయులు సునీల్ కుమార్, శ్రీనివాస్, కోటేశ్వరరావు, మంగతాయారు. రామకృష్ణ, బేబి, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## బలరాంనాయక్ కృషికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

*నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త*

జూన్ 4వ తేదిన వెలువడిన పార్లమెంట్ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నర్సంపేట పట్టణంతో సహా 283 బూతుల్లో అత్యధికంగా 55111 ఓట్ల రికార్డు స్థాయిలో మెజారిటీ ఇచ్చిన నర్సంపేట నియోజకవర్గ ఓటరు మహాశయులకు కాంగ్రెస్ పార్టీ పైన ఉన్నటువంటి నమ్మకంతో విశ్వాసంతో నూటికి నూరు శాతం ఓటు వేసిన అన్ని వర్గాల ప్రజలకు ఈ యొక్క ఎన్నికల్లో బాధ్యతగా గెలుపే లక్ష్యంగా అనునిత్యం శ్రమించిన కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీల నాయకులకు, కార్యకర్తలకు, ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మిత్రులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్‌పిఐ ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త*

ఈ నెల 16న హైదరాబాద్‌లో జరిగే భూమిని పంచు బడ్జెట్ పెంచు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చేపట్టిన రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ బెజ్జా తారకం రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను సాంబయ్య, అంకేశ్వరపు రమేష్‌లు అన్నారు. ఈ సందర్భంగా గురువారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే పేదరిక నిర్మూలన జరిగి ఆర్థిక సమానత్వం సాధించాలంటే ప్రతి పేదవారికి సొంత భూమి ఉండాలని భావించి ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన హక్కుల నేత బోజ్జా తారకం ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో భూ పంపిణి ప్రధాన ఎజెండాగా పని చేయాలని రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఈ నెల 16న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో హాజరు కావాలని జన్ను సాంబయ్య పిలుపునిచ్చారు.

## చంద్ర రాజేశ్వరరావు చిరస్మరణీయుడు



**కొత్తగూడెం, జూన్ 6 - ప్రభాతవార్త:**

దేశంలో భూపోరాటాలకు శ్రీకారం చుట్టి నిరుపేదలకు జీవనోపాధి కల్పించిన చంద్ర రాజేశ్వరరావు చిరస్మరణీయుడని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 110వ జయంతిని గురువారం శేషగిరిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత సీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్‌పాషా మాట్లాడారు. జమీందారి కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంచిన మహనీయుడని కొనియాడారు. పేదలకు భూమి దక్కితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సీఆర్ దేశవ్యాప్త భూ పోరాటాలకు నాంది పలికాడన్నారు. మహిళలకు దాడులు, అరాచకాలను అరికట్టేందుకే, ఉద్యమాలను అణచివేతను పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమంలో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఆరు దశాబ్దాల క్రితమే జనసేవాదళ్‌ను ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేసు ఎల్లయ్య, దమ్మాలపాటి శేషయ్య, బత్తుల సురేష్, జహీర్, గుత్తుల శ్రీను, ఇర్ఫాన్, యాకూబ్, పున్నంసింగ్, సోమయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఉన్నత విద్య అందిస్తున్న విద్యాసంస్థసెయింట్ జోసేఫ్ పాఠశాల



**రుద్రంపూర్, జూన్ 6 - ప్రభాతవార్త:**

కార్మిక ప్రాంతంలో తక్కువ ఫీజుతో కార్పోరేట్ స్థాయి విద్యను ఈ ప్రాంతంలోని ప్రజలకు అందిస్తున్న సెయింట్ జోసేఫ్ హైస్కూల్ అని సీపీఐ పార్టీ రుద్రంపూర్ శాఖ సెక్రటరీ తోటరాజు అన్నారు. ఇటీవల ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో నూరు శాతం సాధించేందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డిని గురువారం వారు అభినందించారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ ప్రాంతంలోని అనేక మంది ఈ పాఠశాలలోనే చదివి ఉన్నత స్థానాల్లో ఉండటమే కాకుండా దేశ విదేశాల్లో కూడా రాణిస్తున్నారని, యాజమాన్యం పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టి సంపత్‌కుమార్, ఆముదాల అనీల్, మహ్మద్ మునవర్, అజార్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## 6 నుంచి 13 వరకు రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ ఆన్‌లైన్ పోటీలు

### - జిల్లా నుంచి 8 ప్రాజెక్టులు ఎంపిక
### - డీఈవో వెంకటేశ్వరచారీ వెల్లడి


**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 6 - ప్రభాతవార్త:**



రాష్ట్రస్థాయి ఇన్‌స్పెక్టర్ మనాక్ ఆన్‌లైన్ పోటీలు ఈ నెల 6 నుంచి 13వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారీ, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ నెలలో నిర్వహించిన జిల్లాస్థాయి ఆన్‌లైన్ పోటీల్లో 76 ప్రాజెక్టులు పాల్గొనగా వీటిలో 8 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారు ఇన్‌స్పైర్ మనాక్ కాంపిటేషన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసకొని ఆ యాప్‌లో తమ ప్రాజెక్టును అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. తమ ప్రాజెక్టుకు సంబంధించిన నాలుగు ఫోటోలు, రెండు నిమిషాల నిడివిగల వీడియో, ఆడియో, అబ్‌స్ట్రాక్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన సంక్లిప్త వివరాలు, విద్యార్థి ఫోటోను ఆప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 9247296012 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## రైతులకు అందుబాటులో విత్తనాలు: ఏవో రాకేష్

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 6 - ప్రభాతవార్త:**



వానాకాం 2024 సీజన్‌కు సాగుకు సమాయత్తంలో భాగంగా సొసైటీలో పచ్చిరొట్ట విత్తనాలు, ఆధీకృత డీలర్ల వద్ద పత్తి, వరి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి రాకేష్ తెలిపారు. రైతులకు సరిపడా జిలుగు విత్తనాలను సబ్సిడీ ద్వారా అందిస్తున్నా మన్నారు. రైతులకు ఎటువంటి సందేహాలకు, లోనుకాకుండా లైసెన్సుడ్ డీలర్ల వద్ద కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లు పొందాలని అన్నారు. నకిలీ విత్తనాలను ఎటువంటి ఆస్కారం లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఏఈవోలు అందరు ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉన్నారని, సబ్సిడీ విత్తనాల సరఫరా, సలహాలు, సూచనలు ఇచ్చి ఈ సంవత్సరం వానాకాలం సాగుకు రైతులందరినీ సమాయత్తం చేయాలని సూచించారు.

## ఇందిరానగర్ పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 6 - ప్రభాతవార్త:**

విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి అర్హత ఉన్న పిల్లందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం ఉంటుందని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ చేశారు. టీచర్ శౌరి ఇన్నయ్య, భవిత ఐఆర్‌పీలు జానకీ, స్వప్న, ఫిజియోథెరపిస్టు రూతమ్మ, అంగన్‌శాడీ టీచర్లు అంజలి, పుష్ప, విద్యార్థులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఇఫ్టూ ఏరియా మహాసభలను జయప్రదం చేయండి



**కొత్తగూడెం, జూన్ 6 - ప్రభాతవార్త:**

జిల్లాలో జరిగే ఇల్లెందు, టేకులపల్లి, గుండాల, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, ఇఫ్టూ ఏరియా మహాసభలను విజయవంతం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుసూధన్‌రెడ్డి, యాకూబ్ షావలి కార్మిక వర్గాన్ని కోరారు. గురువారం మధుసూధన్‌రెడ్డి అధ్యక్షతన కొత్తగూడెం ఆఫీస్‌లో జరిగిన ఇఫ్టూ జిల్లా కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్మిక సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు బలమైన కార్మిక ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. బలమైన కార్మిక ఉద్యమాల నిర్మాణం కోసం ఇఫ్టూను మరింత బలోపేతం చేయడం కోసం ఈనెల 9వ తేదీన ఇల్లెందు, 10న కొత్తగూడెం, 11న టేకులపల్లి, 13న గుండాల, 15న పాల్వంచ, 16న మణుగూరు, భద్రాచలం ఏరియా కమిటీల మహాసభలు ఉంటాయని చెప్పారు. ఈ సమావేశంలో గోనెల రమేష్, గోపాలరావు, పాయం వెంకన్న, చంద్రశేఖర్, మల్సూర్, మల్లెల వెంకటేశ్వర్లు, సుందర్, శాంతయ్య, రాజశేఖర్, వేల్పుల రమేష్‌లు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యేను సన్మానించిన గెర్షోమ్



**కొత్తగూడెం టౌన్, జూన్ 6 - ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలోని ఎదురుగడ్డలో ఉన్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నివాసంలో గాంధీపథం ఆధ్వర్యంలో గాంధీపథం కన్వీనర్ గెర్షోమ్ ఆధ్వర్యంలో మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో మొక్కలు నాటించారు. అందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. పర్యావరణ సమతుల్యత అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన వినోదిని, భూక్యా పాపా, గుగులోత్ నాయిక, చందునాయక్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఎర్నెస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఫీజులు తగ్గించకపోతే ఆందోళన చేస్తాం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 6 - ప్రభాతవార్త:**



స్థానిక సెయింట్ మేరీస్ హైస్కూల్ భారీగా పెంచిన స్కూల్ ఫీజులు తగ్గించాలని, లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న క్రిస్టియన్ మిషనరీ స్కూల్ అయినటువంటి సెయింట్ మేరీస్ హైస్కూల్ యాజమాన్యం గతంలో ఎన్నడూ లేని విధంగా విచ్చలవిడిగా విపరీతంగా ఫీజులు పెంచడాన్ని ఆయన ఖండించారు. వెంటనే ఈ ఫీజులను నియంత్రించాలని, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# అద్దె వాహనదారులతో సింగరేణి అధికారుల సమావేశం

**కొత్తగూడెం సింగరేణి,, ప్రభాతవార్త:**



సింగరేణిలో అద్దె వాహనాల యజమానులు - డ్రైవర్లు సమ్మెను విరమించాలని అధికారులు కోరారు. గురువారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో అద్దెవాహనాల యజమానులు - డ్రైవర్లతో అధికారులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వాహనాల యజమానులు - డ్రైవర్లు వారి సమస్యలు, డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. వాటిపై అధికారులు మాట్లాడుతు సంస్థలో మే - 2023 నుంచి అద్దె వాహనాల బిల్లుల చెల్లింపులో నిలిపివేసిన 15శాతం మొత్తాన్ని చెల్లించడంలో ఉన్న పరిపాలన, ఆర్థిక, న్యాయ పరమైన సమస్యలను వారికి వివరించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులనుఅనుసరించి సీఎం పీఎఫ్ - పెన్షన్ పేమెంట్‌లను డ్రైవర్స్ సీఎం పీ ఎఫ్ ఖాతాల్లో జమచేయాల్సి ఉంటుం దని, అలా చేయకపోతే కోర్టు ధిక్కరణ అవు తుందన్నారు. అద్దె వాహన యజ మానులు చేస్తు న్న సమ్మెను విరమించి సంస్థకు సహకరిం చాల ని కోరారు. ఈ కార్యక్రమంలోజీఎం(ఈఅండ్ఎం) ట్రాన్స్‌పోర్టు ఎస్.జగన్ మోహన్‌రావు,జీఎం (సెక్యూ రిటి, పర్సనల్) బీఆర్.దీక్షి తులు, జీఎం (ఎంఎస్) టీ.సురేశ్ బాబు,ఏజీ ఎం (ఎంఎస్) వెంకయ్య, బి.రవి, డీజీ ఎం పర్స నల్ అజయ్‌కుమార్, వైవీఎల్. వరప్రసాద్, ఫైనాన్స్ రాజేశ్వరరావు, ఎస్ఈ రామ శేషయ్య, డీవైపీ ఎంఎల్.తిరుపతి పర్చేజ్ (ఎస్ఓఎం)లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల ప్రాధాన్యతను తెలియజేయాలిః కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, (ప్రభాతవార్త):
ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసేలా ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. పాల్వంచ జడ్పీ బాలికొన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బడిబాట ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఈనెల 6 నుంచి 19వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో గృహాలను సందర్శించి విద్యార్థులు చదువుతున్న పాఠశాలల వివరాలను తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వ బడిలో అందిస్తున్న సృజనాత్మకతతో కూడిన విద్య, సదుపాయాలపై తల్లిదండ్రులకు



అవగాహనను కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపరిచిన సదుపాయాలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఈనెల 12న పాఠశాలల పునఃప్రారంభించే నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య, రాతపుస్తకాలను పంపిణి చేస్తామన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించేలా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం



అమ్మ ఒడి –ప్రభుత్వ బడి, ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అనే నినాదాలతో శాస్త్రీ రోడ్ వరకు ప్రదర్శన నిర్వహించి, మానవహారంగా ఏర్పడి, ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన,డీఈవో వెంకటేశ్వరాచారి, సంక్షేమాధ కారి విజేత, ఎంపీడీవోలు, ఎంఈ వోలు, విద్యాశాఖ సమన్వయకర్తలు, కమీషనర్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయి:కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, - (ప్రభాతవార్త):
రైతుల డిమాండ్ మేరకు పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. వ్యవసాయ అధికారులు ఇచ్చే టోకెన్‌లను తీసుకొని పాక్స్ సెల్‌పాయింట్‌కి వెళ్లి జిలుగు విత్తనాలను పొందవచ్చన్నారు. పచ్చిరొట్ట విత్తనాలను 60శాతం రాయితీతో అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 224.7క్వింటాళ్ల విత్తనాలు



అందుబాటులో ఉన్నాయన్నారు. చంద్రుగొండ మండలానికి 350 క్వింటాళ్ల విత్తనాలకు కేటాయించామన్నారు. అదనంగా మరో 150క్వింటాళ్లు రవాణాలో ఉన్నాయన్నారు. రాయితీ విత్తనాల మొలకశాతాన్ని పరిశీలించి రైతులకు ఇస్తున్నామన్నారు. ఈ విత్తనాలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి రావాల్సి ఉన్నందున కొంత జాప్యం జరుగుతుందని, అయినా జిల్లాలో విత్తనాలకు కొరత లేదని ప్రకటనలో తెలిపారు.

## ట్రాఫిక్‌పై ఆటో డ్రైవర్లకు ఎస్సై నరేష్ అవగాహన



కొత్తగూడెం క్రైం, జూన్ 6 - (ప్రభాతవార్త):
జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఎస్సై కే.నరేష్ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్ తన సిబ్బందితో కలిసి గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆటో డ్రైవర్‌లను ఉద్దేశించి ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలే ప్రధానమని, ప్రతీ ఒక్కరూ లైసెన్సు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నుంచి దూరంగా ఉండాలని అన్నారు. ఆటో డ్రైవర్లు సమాజానికి ఆదర్శంగా ఉండాలని, చట్టాలను గౌరవించి వాటిని పాటించి నలుగురికి ఆదర్శంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకోకూడదని, అతివేగం అనేక అనర్థాలకు దారితీస్తుందని క్షుణ్ణంగా తెలిపారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా చూడాలని, త్వరలో పాఠశాలలు, కాలేజీలు ప్రారంభమవనున్న నేపథ్యంలో అందరూ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు.

## జూలూరుపాడులో బడిబాట ప్రారంభం



జూలూరుపాడు, జూన్ 6 - (ప్రభాతవార్త):
మండలంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు లక్ష్మీనర్సయ్య మొదటి రోజు న్యూ కాలనీలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోట్ బుక్స్ యూనిఫాం క్రమశిక్షణ కలిగిన విద్య గురించి తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల మానసిక శారీరక వికాసం కోసం చక్కటి ఆట స్థలంలో ఆటలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో జరిగిన సన్నాహక కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ దీపిక స్వయం సహాయక గ్రూపు సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు. బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు. టీచర్లు రామిశెట్టి శ్రీనివాసరావు, రామనాథం, గురుమూర్తి, కృష్ణ, లలిత, సరోజ, పాఠశాల కమిటీ చైర్మన్ ప్రశాంతి, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

కొత్తగూడెం టౌన్, జూన్ 6 - (ప్రభాతవార్త):
సింగరేణిలో పనిచేస్తున్న కన్వెన్సీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ యూనియన్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో జీఎంను కలిసి వినతి పత్రాన్ని అందించారు. మినిమం వేజెస్ ప్రకారం జీవోలు ఇప్పించగలరని, భూ నిర్వాసితులు పేరు మీద మధ్యవర్తి వాహనాలు తీసుకొని డ్రైవర్‌కు రూ.12 వేలు జీతాలు ఇస్తున్నారని, కాంట్రాక్టు మారినా కూడా కొత్త వాహనాలు వస్తే అదే డ్రైవర్లను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ డ్రైవర్స్ ప్రెసిడెంట్ శ్యాం, మహబూబ్ ఆలీ, ఉదయ్, ధన్‌రాజ్, తాజుద్దీన్, రవీందర్, ప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## ఆశా వర్కర్లకు పరీక్ష పెట్టే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి



చంద్రుగొండ, జూన్ 6 - (ప్రభాతవార్త):
ఆశా వర్కర్లకు నష్టం కలిగించే పరీక్ష పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని గురువారం స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండల నాయకులు రుక్మిణి మాట్లాడుతూ... గ్రామాల్లో వివిధ రకాల ప్రజలు అనేక రకాల వైద్య సేవలు అందిస్తూ సీనియార్టీ ఉన్న ఆశా వర్కర్లకు సరికొత్తగా పరీక్ష నిర్వహించి ఆశాల జ్ఞాపకశక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదని అన్నారు. పెరుగుతున్న ధరలకు తగ్గట్లు ఆశాలకు ఇస్తున్న పారితోషకాన్ని 18 వేల రూపాయలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, రాజేశ్వరి, కుమారి, లక్ష్మీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటను విజయవంతం చేయండి



చంద్రుగొండ, జూన్ 6 - (ప్రభాతవార్త):
ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఈ నెల 6 నుంచి 19వ తేదీ వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించాలి. బడిబాట కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలను, బడిబయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, ఉపకార వేతనాలు, ఇంగ్లీష్ మీడియంలో బోధన, డిజిటల్ విద్య, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నారని తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల సంఖ్య పెంచాలని మండల విద్యాధికారి అన్నారు. చంద్రుగొండ మండల కేంద్రంలో బడిబాట ర్యాలీ నిర్వహించడమైంది. ఈ రానయలీలో మండల పరిషత్ అభివృద్ధి పరిషత్ అధికారి అశోక్, ఎంఈవో సత్తెనపల్లి సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎండీ వాజీద్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మండల వనరుల కేంద్రంలో హెచ్‌ఎంలకు ఏకరూప దుస్తులు అందజేశారు.

## బాలసానిని కలిసిన కొత్వాల

పాల్వంచ టౌన్, జూన్ 6 - (ప్రభాతవార్త):
జిల్లా కాంగ్రెస్ నాయకుడు బాలసానిని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కలిశారు. బాలసానిని కలిసిపుష్పగుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# డిసిసిబి తాత్కాలిక చైర్మన్‌కు షాక్...!!

## సమావేశాన్ని బాయికాట్ చేసిన డైరెక్టర్లు

## డిమాండ్లు ఎజెండాలో పెడితేనే హాజరవుతాం

## చైర్మన్, సీఈఓ ఒంటెద్దు పోకడలతో అంతా అస్తవ్యస్తం

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

ఖమ్మం డిసిసిబి కీలక సమావేశానికి హాజరుకాకుండా డైరెక్టర్లు బాయికాట్ చేసి తాత్కాలిక చైర్మన్‌కు షాక్ ఇచ్చారు. గురువారం జరగాల్సిన డిసిసిబి పాలక మండలి కీలక సమావేశం అనూహ్య పరిణామాలతో వాయిదా పడింది. ప్రస్తుత తాత్కాలిక డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు పాలక మండలంలోని డైరెక్టర్ల అభిప్రాయాలకు ఎంత మాత్రం విలువనివ్వకుండా అగౌరవంగా చూస్తున్నారని డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. డిసిసిబికి సకాలంలో చేరుకున్న డైరెక్టర్లు 14 మంది మీటింగ్ హాల్‌లోకి వెళ్లకుండా పక్కనే ఉన్న గెస్ట్ హౌస్‌లో ఉండి నిరసన తెలియజేశారు. చైర్మన్ సీఈవో వివిధ విభాగాల అధికారులు మీటింగ్ హాల్లో చాలా సేపు నిరీక్షించి ఆ తర్వాత వెళ్లిపోయారు. ఈ విధంగా జరగడం ఖమ్మం డిసిసిబి చరిత్రలో ఇదే తొలిసారి అని కొందరు పేర్కొంటున్నారు. తాత్కాలిక చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సీఈఓగా ఉన్న అధికారి మధ్య సఖ్యత లేదని, వారిద్దరి మధ్య ఘర్షణ వాతావరణం కారణంగా పాలన అస్తవ్యస్తంగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారిద్దరి ఒంటెద్దు పోకడల కారణంగానే తాము ఈ సమావేశానికి వచ్చి కూడా నిరసన తెలియజేసి బాయికాట్ చేయాల్సివచ్చిందని డైరెక్టర్లు తెలిపారు. సమావేశం సందర్భంగా తమను కలిసిన పాత్రికేయులతో డైరెక్టర్లు మాట్లాడారు.

**– మేము పంపిన రిజిస్టర్ పోస్టు కాపీని చించి వేశారు –**

పూర్తి స్థాయిలో ఈ చైర్మన్ ఎన్నికకు సంబంధించి తీర్మానం చేయాలని దాదాపు డైరెక్టర్లంతా సంతకాలు చేసి ప్రస్తుత తాత్కాలిక చైర్మన్‌కు రిజిస్టర్ పోస్టులో లెటర్ పంపితే, ఆ అర్జీని చించి చెత్తబుట్టలో వేశారని, ఇది తమను అవమానించినట్లుఅని డైరెక్టర్లంతా



ముక్తకంఠంతో పేర్కొంటున్నారు. గత సమావేశంలోనే పూర్తిస్థాయి చైర్మన్ ఎన్నికకు తీర్మానం ప్రవేశపెట్టాలని తాము సంతకాలు చేసి చైర్మన్‌కు లెటర్ ఇస్తే, ఇప్పుడు కుదరదని చెప్పారని తెలిపారు. వచ్చే సమావేశంలో పెడదా అనగా అది ఎప్పుడు అని అడగగా, మూడునెలల్లో ఎప్పుడో పెడతాం అని సమాధానం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. అయితే 15 రోజుల్లో సమావేశం జరపాలని తాము కోరగా మీరు ఎవరు చెప్పడానికి అంటూ తమ పట్ల లెక్కలేనితనంగా వ్యవహరించారని డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. దాంతో గత్యంతరం లేక ఒక ముగ్గురు డైరెక్టర్లు మిగతా అందరూ డైరెక్టర్లతో సంతకాలు చేయించుకొని టెస్కాబ్ కార్యాలయానికి వెళ్లి లెటర్ ఇచ్చే ప్రయత్నం చేశామని అయితే వారు మీ డిసిఓకి ఇవ్వండి అని చెప్పగా డిసిఓకి ఇచ్చే ప్రయత్నం చేస్తే ఆయన సెలవులోఉన్నారని తెలిపారు. కాగా ఆ అర్జీని బైలా ప్రకారం ప్రస్తుత చైర్మన్ రిజిస్టర్ పోస్టులో పంపగా ఆ పోస్టును తీసుకున్న వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సదరు చైర్మన్ ఆ లెటర్‌ని చించి చెత్తబుట్టలో వేశారని డైరెక్టర్లు పేర్కొంటున్నారు. అదే విధంగా పాలక మండలికి సంబంధం లేకుండానే కొన్ని అంశాలు ఉంటే పోకడలతో అమలవుతున్నాయని వారు తెలిపారు. ఎన్నికల నిబంధనవళి అమల్లో ఉండగానే 90 మంది ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారని తెలిపారు. హెచ్ఆర్ కమిటీకి కూడా సమాచారం లేకుండా ఆరు నెలల ముందు బదిలీ అయిన వారిని కూడా మళ్లీ బదిలీ చేశారని ఇది బ్యాంకు చరిత్రలో ఇలాంటి ఎన్నడూ జరగలేదని వారు పేర్కొన్నారు. ఇదంతా పూర్తిస్థాయి చైర్మన్ లేకపోవడం వల్లనే ఇలా అస్తవ్యస్తంగా జరుగుతోందని వారు అభిప్రాయపడ్డారు. అందుకే తాము పూర్తిస్థాయి చైర్మన్ ఎన్నిక సాధ్యమైనంత త్వరగా జరగాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

**– మా డిమాండ్లు ఏజెండాలో పెడితేనే సమావేశానికి వస్తాం –**

వచ్చే సమావేశానికైనా తమ డిమాండ్లను ఎజెండాలో పెడితేనే హాజరవుతామని లేకుంటే ఇదే విధంగా నిరసన తెలుపుతూ సమావేశాన్ని బైకాట్ చేస్తామని 14 మంది డైరెక్టర్లు ప్రకటించారు. తమ డిమాండ్లలో మొదటిది పూర్తిస్థాయి చైర్మన్ ఎన్నిక జరపాలని తీర్మానించేందుకు ప్రతిపాదించడం, రెండవది ఖాళీగా ఉన్న నాలుగు డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయడం, మూడవది నిబంధనలకు విరుద్ధంగా 6నెలలు ముందు బదిలీ అయిన అధికారులను మళ్లీ బదిలీలు చేసిన వ్యవహారంపై సమీక్షించి ఆ బదిలీలను నిలిపివేయాలని, అదే విధంగా తాను తప్పుచేశానని ఏసిబి ముందు ఒప్పుకున్నా వేణుగోపాల్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను వచ్చే సమావేశంలోనైనా ఎజెండా అంశాల్లో చేర్చితే తాము సమావేశానికి హాజరవుతామని పేర్కొన్నారు. లేకపోతే వచ్చే సమావేశానికి కూడా హాజరయ్యేది లేదన్నారు. సహకార చట్టంలోని బైలా ప్రకారం వరుసగా రెండు మూడు సమావేశాలు జరగకపోతే చైర్మన్ లేదా సీఈఓతో పాటు పూర్తి పాలక మండలి రద్దయిపోయినా తమకు అభ్యంతరం లేదని కూడా డైరెక్టర్లు ఘాటుగా వ్యాఖ్యానించారు. మొత్తం మీద ఖమ్మం డిసిసిబిలో మునుపెన్నడూ చూడని సరికొత్త పరిణా మాలు చోటు చేసుకుంటున్నాయి. ఎంతో హుందాగా ఉండాల్సిన ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు లోన చాంబర్‌లో మాట్లాడుకోవాల్సిన వ్యక్తులు బయట గేటు దగ్గరే దురుసుగా వాదులు ఆడుకోవడం వంటి దుస్సాంప్రదాయం కొనసాగడం పట్ల డైరెక్టర్లంతా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో తుళ్లూరు బ్రహ్మయ్య, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, బి.రాజశేఖర్, లక్కినేని సురేందర్, మేకల మల్లిబాబుయాదవ్, జనగం కోటేశ్వరరావు, నూకల సైదులు ఉన్నారు.

# 9న జరగనున్న గ్రూప్-I ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**ఖమ్మం, జూన్ 6, ప్రభాతవార్త:**

జూన్ 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్‌తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ అధికారులు ఎటువంటి చిన్న తప్పిదాలు జరగకుండా గతంలో నిర్వహించిన పరీక్షల అనుభవంతో జూన్ 9న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను సన్నద్ధం చేయాలని, శుక్రవారం జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నాపత్రాలు చేరుకుంటాయని వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పూర్తిస్థాయిలో మూసివేయాలని సిఎస్ సూచించారు. స్ట్రాంగ్ రూంనుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్‌కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్లి పరీక్షా



కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని రిసెప్షన్ సెంటర్‌లో టిజిఎస్‌పిఎస్‌సి అధికారులకు అందజేయాలని ఆదేశించారు.

వానాకాలం పంట సీజన్ ప్రారంభమవుతుందని రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్‌లకు సిఎస్ తెలిపారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవదిలో చాలా వరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు.వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నకిలీ విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.పత్తి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని, రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలన్నారు. వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నిపుణుల ద్వారా అందించేందుకు రైతునేస్తం కార్యక్రమం కింద రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సిఎస్ అధికారులకు సూచించారు.

అదే విధంగా వేసవికాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటిని విజయవంతంగా సరఫరా చేయడంలో అధికారులు సఫలీకృతలయ్యారని, ఇదే స్పూర్తితో రాబోయే 20రోజుల్లో సైతం అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సిఎస్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటిని సందర్శించి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్థితిగతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సిఎస్ పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేదించిందని, దీనిని క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఎస్ పేర్కొన్నారు.పాఠశాలలు పున: ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి రెండు జతల స్కూలు యూనిఫామ్ కుట్టించి అందజేయాలని సిఎస్ ఆదేశించారు.

ఈ సందర్భంగా టిటిపిఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్ష ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, ఏ చిన్నపొరపాటు లేకుండా సజావుగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి క్యాలిక్యులేటర్, పేజర్స్,సెల్‌ఫోన్స్, ట్యాబెట్లు,పెన్‌డ్రైవ్స్,బ్లూటూత్ డివైస్, వాచేస్, వాలెట్, హ్యాండ్ బ్యాగ్స్,జ్యువెల్లరీ, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్‌పీట్స్, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్,రికార్డింగ్ పరికరాలు అనుమతి లేదని, ప్రిస్కింగ్ పకడ్బందీగా చేయాలని అన్నారు. అభ్యర్థులు షూస్ వేసుకొని రావద్దని తెలిపారు. హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఒక రోజు ముందుగా పరీక్షా కేంద్రానికి వెళ్లి చూసుకోవాలని అన్నారు. హాల్ టికెట్‌పై ఫోటో సరిగ్గా లేకపోతే గెజిటెడ్ అధికారిచే ధృవీకరించిన లేటెస్ట్ ఫోటో అతికించి 3పాస్‌ఫోర్ట్ సైజ్ ఫోటోలతో పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు ఖమ్మం జిల్లాలో 52 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు,18403 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. 13 సెక్టార్లుగా విభజించి, 13 ఫ్లయింగ్ స్కాడ్‌లను నియమించినట్లు చీఫ్ సూపరింటెండెంట్లు, పరిశీలకులకు రెండు విడతలుగా శిక్షణా కార్యక్రమం చేపట్టినట్లు శుక్రవారం ఫ్లయింగ్ స్కాడ్ శాఖాధికారులు, రూట్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని ఏర్పాట్లు చేపట్టి పరీక్షలు సజావుగా విజయవంతం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య,ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, జిల్లా రవాణాధికారి అఫ్రీన్, సిద్దిఖీ, డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

# విత్తన, ఎరువుల షాపులపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు





**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**విత్తనాలు సమృద్ధిగా ఉన్నాయి**

**రైతులు ఒకటికి రెండు రకాల విత్తనాలు వేసుకోవాలి**

**విత్తన షాపులపై నిరంతరం నిఘా**

**ఖమ్మం, జూన్ 6, ప్రభాతవార్త:**

విత్తన విక్రయ షాపులు తమ షాపులో ఉన్న విత్తనాలు, నిల్వ వివరాలు రైతులకు అర్థం అయ్యేలా తెలుగులో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ స్థానిక గాంధీచౌక్, బర్మాషెల్ రోడ్‌లోని విత్తన, ఎరువుల విక్రయ దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ రిజిస్టర్ ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్‌లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎంఆర్‌పి రేటు, బ్యాచ్ నెంబర్, గడువు తేది తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి దుకాణదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఏఏ ప్రాంతాల నుండి వస్తున్నది ఏఏ రకాలు అడుగుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఇతర షాపులకు అమ్మినది, రైతులకు నేరుగా అమ్మినది రిజిస్టర్లు విడివిడిగా నిర్వహించాలన్నారు. షాపుల వద్ద విత్తన కొనుగోలుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడి నుండి వచ్చింది ఏ పంట సాగు చేస్తున్నది గత సీజన్‌లో ఏ పంట సాగు చేసింది, ఏ రకం విత్తనాలు కొంటున్నది షాపు వారు ఎంఆర్‌పి రేటుపై ఇస్తున్నారా అదనంగా అడుగుతున్నారా అడిగి తెలుసుకున్నారు. మార్కెట్‌లో 240రకాలు ఉన్నట్లు ప్రతి రకం ఒకే విత్తనాలని, ఒకే దిగుబడి ఇస్తాయని, పేరును చూసి అదే రకం విత్తనాలు కావాలని ఆ రకానికి డిమాండ్ పెంచి రైతులు ఇబ్బందులు పడొద్దని తెలిపారు. భూమి పరిస్థితి యాజమాన్య పద్ధతులను బట్టి దిగుబడి ఉంటుందని విత్తన రకాన్ని బట్టి కాదని అన్నింటికి సమాన దిగుబడి వస్తుందని అన్నారు. రైతులు తమ భూముల్లో ఒకటికి మించి రకాల విత్తనాలను కొనుగోలు చేసి సాగుచేయాలని కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాల్లో వ్యవసాయ రెవెన్యూ,పోలీసు అధికారులతో కూడిన టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని అన్నారు.నకిలీ నాసిరకం విత్తనాలు ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్ర స్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. పోలీసు, రెవిన్యూ అధికారులను సమన్వయము చేసుకొని అన్ని దుకాణాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం సహించేది లేదని రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. జిల్లాలో విత్తనాలు ఎలాంటి కొరత లేదని అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. రైతులు ప్యాక్ చేసిన విత్తనాలు మాత్రమే కొనాలని, లూజ్ విత్తనాలు, సీల్ తీసిన విత్తనాలు కొనవద్దని ఆయన అన్నారు. విత్తనాలు కొనే ముందు రైతులు హాలోగ్రామ్ చూసి కొనాలని ఆయన తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలోను, రైతు వేదికల వద్ద రైతులకు అవగాహన కార్యక్రమాలు విస్తృత పర్చాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ మండల వ్యవసాయాధికారి కిషోర్‌బాబు, అధికారులు తదితరులు ఉన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆఫీసులో పోస్టులకు ఈనెల ll నుంచి పరీక్షలు

**ఖమ్మం లీగల్, జూన్ 6, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కార్యాలయంలో కాంట్రాక్టు ప్రాతిపదికన ఖాళీగా ఉన్న మూడు పోస్టులకు పరీక్షలను ఈనెల 11 నుండి నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ తెలిపారు. గత మార్చిలో ఈ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానించారు. దరఖాస్తుల అనంతరం తిరస్కరించిన దరఖాస్తులు పోగా మిగిలిన అభ్యర్థులకు నిపుణత్వ పరీక్ష/మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నారు. ఆఫీసు అసిస్టెంట్ క్లర్ పోస్టుకు జూన్ 11న , డేటా ఎంట్రీ ఆపరేటర్/రిసెప్షనిస్ట్ పోస్టుకు జూన్ 12న, ప్యూన్/అటెండెంట్ పోస్టుకు జూన్ 13న పరీక్ష నిర్వహించనున్నారు.అభ్యర్థులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వబడదని జిల్లా కోర్టు అధికృత వెబ్‌సైట్‌లో న్యాయసేవా సంస్థ కార్యాలయ నోటీసు బోర్డులో సమాచారం తెలుసుకోవచ్చని న్యాయమూర్తి తెలిపారు.అభ్యర్థులు ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరుకావాలని కోరారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా సైబర్‌క్రైమ్ కేసుల పరిష్కారం

**ఖమ్మం లీగల్, జూన్ 6, ప్రభాతవార్త:**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా గురువారం సైబర్‌క్రూమ్ కేసులు 43పరిష్కరించారు. సైబర్‌క్రైమ్ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి బి.రజని లోక్ అదాల బెంచ్‌కి అధ్యక్షత వహించి కేసులను పరిష్కరించారు. ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ల ద్వారా జరిగిన మోసాలలో డబ్బు కోల్పోయిన బాధితులు టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా చేసిన ఫిర్యాదులను స్వీకరించిన ఖమ్మం సైబర్‌క్రైమ్ పోలీసులు నిందితుల బ్యాంక్ అకౌంట్‌లను జప్తు చేయడం ద్వారా బాధితుల డబ్బును కాపాడగలిగారు. అయితే ఆ డబ్బు తాము తిరిగి పొందటానికి బాధితులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించగా సంస్థ కార్యదర్శి కె.వి.చంద్రశేఖరావు కేసులను లోక్ అదాలత్‌కు పంపించగా కేసులోని సంబంధిత పత్రాలను పరిశీలించిన లోక్ అదాలత్ బెంచ్ వారి డబ్బును తిరిగి ఇప్పిస్తూ లోక్ అదాలత్ ఆవార్డును జారీ చేసింది. ఈ కార్యక్రమంలో సైబర్‌క్రైమ్ డిఎస్‌పి ఫణిందర్,ఎస్ఐ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- నగర కమిషనర్ ఆదర్శసురభి**

**కార్పొరేషన్, జూన్ 6, ప్రభాతవార్త:**



నగరంలో ఇంజనీర్స్,శానిటేషన్ ఎస్ఐలతో కలిసి గురువారం కమీషనర్ ఆదర్శసురభి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వారు మాట్లాడుతూ డివిజన్లలో ఎక్కడెక్కడ కాలువలు పూడుకుపోయి నీరు పోకుండా ఉన్నాయో వాటిని తక్షణమే పరిష్కరించాలని వారు తెలిపారు. ఈ విషయం అసిస్టెంట్ కమీషనర్‌కు చెప్పి అసిస్టెంట్ కమీషనర్ ఏఈకి ఆదేశాలు ఇవ్వడానికి చాలా సమయం పడుతుందని అందువలన డివిజన్‌లోని సమస్యలు ఎస్ఐలు తక్షణమే పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టాలని వారుసూచించారు. వర్షాకాలం స్టార్ అవుతున్నందు వల్ల జవాన్లు, ఎస్ఐలు ఇంజనీరు డిపార్ట్‌మెంట్ వాళ్లు కో ఆర్డినేట్ చేసుకోవాలని వారు సూచించారు.



## డాక్టర్ శీలం పాపారావుకి పితృవియోగం

**ఖమ్మం,జూన్ 6, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ నాయకుడు, ప్రముఖ డాక్టర్ శీలం పాపారావు(సర్జన్) తండ్రి శీలం రామచందర్ గురువారం ఖమ్మంలో మృతి చెందారు.పలువురు ప్రముఖులు రామచందర్ మృతి పట్ల సంతాపం ప్రకటించారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రునాయక్, వీర నారీమణుల ఆశయ సాధన సమితి గౌరవాధ్యక్షులు షేక్ నజీమా, జిల్లా అధ్యక్షులు భూక్య ఉపేంద్రబాయి, ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ,టిజేఎస్ జిల్లా నాయకులు జంగిపల్లి రవి, ప్రముఖ వైద్యులు రవిలు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఎల్‌హెచ్‌పిఎస్ ,ఎస్సీ,ఎస్టీ,బీసి, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు వీరనారిమణుల ఆశయ సాధన సమితి నాయకులు చందు, జ్యోతి, శ్వేత, పెదపాక నాగభూషణం, జయ, జగదీష్, వీరన్న, జంగిపల్లి మహేష్ తదితరులు ఉన్నారు.

# నూతన చట్టాలపై సంపూర్ణ అవగాహన

**శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయి**

**విచారణ పద్దతుల్లో మార్పు అనివార్యం**

**ప్రభుత్వనేర న్యాయ చట్టాల ఆవశ్యకత**

**ఏసిపిలు వెంకటేష్, సాంబరాజు**

**క్రైం ఖమ్మం, జూన్ 6, ప్రభాతవార్త:**



నూతన చట్టాలపై పోలీస్ సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని ఏసిపిలు వెంకటేష్, సాంబరాజు సూచించారు. జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందికి గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత న్యాయవ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుందని అవసరాన్ని బట్టి ప్రజాభద్రత సామాజిక న్యాయం కోసం చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. జులై ఒకటో తేది నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయచట్టాలు 2023 అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో ఈ శిక్షణ అవగాహన ఉద్దేశం అన్నారు. విచారణ దర్యాప్తు కేసుల నూతన విధానాలపై సిబ్బందికి పూర్తిగా పరిజ్ఞానం ఉండాలని పేర్కొన్నారు. నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, నాగరికత సురక్ష అదినీయం, సాక్ష్యం అంశాలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతిభద్ర పరిరక్షణలో మహిళలకు నడుస్తుందని నూతన చట్టం ద్వారా కేసులు దర్యాప్తు విధి విధానాలు విచారణ పద్దతుల్లో మార్పు వస్తుందన్నారు. ప్రజలకు సమర్ధవంతంగా సేవలందించడానికి వీలు దొరకుతుందని ప్రతి ఒక్కరూ నూతన విషయాలను నేర్చుకోవాలని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిఐ శ్రీధర్, ఎస్ఐలు శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, గిరిధర్ రెడ్డి కుసు కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 :



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిశారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ భారీమెజార్టీతో గెలవడంతో ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పినపాక నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో హోమం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 :



మణుగూరు పట్టణంలోని చాకలిఐలమ్మనగర్ నందు శ్రీ కనకదుర్గాసహిత పెద్దమ్మతల్లి ఆలయంలో పంచగ్రహ కూటమి, శనీశ్వర జయంతి అమావాస్య సందర్భంగా గురువారం లోకకళ్యాణార్థం ప్రత్యంగిరాదేవి హోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ హోమ కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ తూమోజు శ్రీనివాసాచార్యులు, ఆలయ ప్రధానఅర్చకులు యోగేంద్రాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 14, 16 లారీ టిప్పర్ డ్రైవర్ల అగ్రిమెంట్‌ను తక్షణమే చేయాలి

### - సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 :

14, 16 లారీ టిప్పర్స్ డ్రైవర్ల అగ్రిమెంట్‌ను తక్షణమే చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియాలో లారీ, టిప్పర్స్ డ్రైవర్ల ఆధ్వర్యంలో జరిగే సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లారీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించేందుకు లారీ అసోసియేషన్ ముందుకురావాలని అన్నారు. ప్రతిరోజు రూ.1200ల జీతం, ట్రిప్పు మామూలు రూ.160 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సత్రపల్లి సాంబశివరావు, శ్యామ్, సతీష్, కోటేశ్వరరావు, సాంబయ్య, వెంకన్న, ముత్తయ్య, రవి, శ్రీను, వేణు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రాంబాబు, జగదీష్, నాగరాజు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద నీరు మళ్లించాలి

### -మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎంకు ఐఎఫ్‌టీయూ వినతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 నూతన కార్యాలయం, కేపీయూజీ ప్రధాన రహదారి రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద వరద నీరు మళ్లించాలని లేదా ప్రత్యామ్నాయ మార్గం చూపాలని కోరుతూ గురువారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నాయకులు ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాష, ఏ.మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 :



మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని మణుగూరు సెక్టార్ సూపర్వైజర్ జి.సుశీల అన్నారు. ఆమె గురువారం మణుగూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మణుగూరు-1, 2, 4, శివాజీనగర్ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిస్తే ప్రీస్కూల్ విద్యతో పాటు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు ఆటాపాటల ద్వారా విద్య అందించబడుతుందన్నారు. అంగన్వాడీ టీచర్లు మల్లీశ్వరి, సుజాత, భద్రమ్మ, కస్తూరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం గని నందు మ్యాన్‌రైడింగ్ పనులు వెంటనే నిర్వహించాలి

### - మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు టీబీజీకేఎస్ నాయకుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని నందు మ్యాన్‌రైడింగ్ పనులను వెంటనే నిర్వహించాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యామ్‌సుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, వినయ్‌కుమార్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన బలరాంనాయక్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 :



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ పోరిక బలరాంనాయక్ గురువారం హైదరాబాద్‌లో కలిశారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో విజయంసాధించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్క, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.

## కాలువ పనులు పూర్తి చేయండి

కరకగూడెం,ప్రభాతవార్త:



వేసవి ముగిసింది వానాకలం సమీపిస్తుంది డ్రైనేజీ కాలువ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి గ్రామంలో గత ప్రభుత్వం ఆర్అండ్‌బీ శాఖ నిధులతో సమారు కోటి రూపాయలతో వ్యయంతో చేపట్టిన అంతర్గత డ్రైనేజీ పనులు అధికారుల నిఘా లోపమో..కాంట్రాక్టర్ నిర్లక్షమో..గాని అర్ధాంతరంగా పనులు నిలిచిపోయాయి,ఏడాది కాలం నుంచి కాలువ పనులు చేయక పోవడంతో ప్రమాదకరంగా మారిందని అప్పటి నుంచి డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని.రోడ్డుకు ఇరువైపులా కాల్వల నిర్మాణం సగంలోనే నిలిచి పోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచి పోతుంది.దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.అసలే వర్షాకాలం వానలు ఎక్కువ పడితే మురుగు నీరునిలిచి దోమలు.ఈగలు పెరిగి వ్యాదులు ప్రభలే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంభదింత అధికారులు స్పందించి తక్షణమే పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

## కార్యదర్శులు బాధ్యతాయుతంగా పని చేయాలి

### ఎంపిడిఓ రామకృష్ణ

పినపాక, జూన్ 06, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించే కార్య దర్శులు తమ విధులను బాధ్య తాయుతంగా నిర్వహి ంచాలని ఎంపిడిఓ రామకృష్ణ సూచించారు. మండల పరిషత్ కార్యాల యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో పంచాయతీల్లో మురుగు నీరు నిల్ల ఉండకుండా డ్రైనేజీల్లో మురుగు తీసి వేయాలన్నారు. ప్రజా అవాస ప్రాంతాల్లో మురికి గుంటలను గుర్తించి వాటిలో మురుగు నీరు చేరకుండా దోమల వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఇంటిపన్నుల వసూలు 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలో కార్యదర్శులు, సిబ్బంది అందు బాటులో ఉండాలని సూచించారు. మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డీ డబ్ల్యుఎస్ ఏఈ విజయకృష్ణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

## గిరిజన ఆణిముత్యం రిషిత

### నీట్ ఆల్ ఇండియా ఎస్టీ కోటాలో 573 ర్యాంక్

కరకగూడెం,ప్రభాతవార్త:



పట్టుదల ఉంటే సాదించలేనిది ఏది లేదని నిరూపించింది ఓ గిరిజన విద్యార్థి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పోలెబోయిన గంగరాజు, ధనలక్ష్మిల కుమార్తె ఇంటర్ పూర్తి చేసిన రిషిత డాక్టర్ కావాలని కోరిక ఉండగా తండ్రి సహకారంతో ప్రైవేట్‌లో నీట్ శిక్షణ తీసుకుంది.మొదటి ప్రయత్నంలో సీటు కోల్పోయింది అయినా కుంగిపోకుండా అధైర్యపడకుండా పట్టుదలతో చదివి రెండోసారి 596 మార్కులు సాదించి ఎస్టీ కోటాలో 573 ర్యాంకు సాదించి వైద్య విద్యకు ఎంపికైంది. ఈ సందర్భంగా గ్రామస్తులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## అధైర్య పడకండి అండగా ఉంటాం

### బాధిత కుటుంబాలను పరామర్శించిన మండల నాయకులు

కరకగూడెం,ప్రభాతవార్త:



మండలంలో ఇటీవల గాలివానల భీభత్సంతో పలు ఇళ్ల పైకప్పులు లేచిపోయి, పిడుగుపాటుకు పశువులు చనిపోయిన విషయం తెలిసిందే. కరకగూడెం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండలంలోని భాధిత కుటుంబాలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పామన్నారు. వారికి కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకలు నాగబండి వెంకటేశ్వర్లు తధితరులు పాల్గొన్నారు.

# గంగారం అభివృద్ధికి చేయూతనిస్తున్న "మధుబాబు"

**సేవలందిస్తున్న మధుబాబును అభినందించిన ఎమ్మెల్యే**
**గ్రామకంతం భూములు,చెరువులు అక్రమించారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు**
**చర్యలు తీసుకోమని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**

*సత్తుపల్లి, జూన్ 06, ప్రభాతవార్త:*

ప్రస్తుత సమాజంలో సంపాదనే ధ్యేయంగా ప్రతి మనిషి ప్రాకులాడుతూ ఉంటారు. కానీ గంగారం గ్రామానికి చెందిన వ్యాపారవేత్త, మండల యువజన నాయకుడు దాసరి మధుమోహన్‌రెడ్డి (మధుబాబు) తాను సంపాదించిన దానిలో తనకు జన్మనిచ్చిన పురిటిగడ్డకు కోట్లాది రూపాయల సొంత నిధులతో పలు అభివృద్ధి పనులు చేస్తున్న మధు మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌లు గురువారం ఆయా





పనులను పరిశీలించి ఆయనను అభినందించారు. మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన)తనయుడు దాసరి మధు మోహన్‌రెడ్డి గ్రామంలో దాదాపు రూ. 5 కోట్లకు పైగా ప్రజలకు ఉపయోగపడే పనులను చేపడుతూ పార్టీలకు అతీయుతంగా చే పడుతూ గ్రామంలోనే పలువురిచేత శభాష్ అనిపించుకుంటున్నారు. గంగారం గ్రామంలోని చెరువును ప్రజలకు పిక్‌నిక్ స్పాట్‌గా తీర్చి దిద్దడానికి చెరువు చుట్టూ మట్టితో కట్టలుగా పోసి ఆహ్లాదకర వాతావరణంలో చెరువును తీర్చి దిద్దుతున్నారు. అదే విధంగా బేతుపల్లి పెద్ద చెరువులో ప్రతి ఏటా బతుకమ్మలు మరియు గణేష్ నిమజ్జనం సమయంలో చెరువు కట్ట మీద నుండి నిమజ్జనం చేయడానికి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చెరువు కట్ట మీద ర్యాంప్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా గంగారం గ్రామంలో

పలు ప్రాంతాల్లో వీధి స్తంభాలు లేక ఇబ్బందులు పడుతున్నటువంటి వారికి మధుమోహన్ రెడ్డి ముందుకు వచ్చి 150 విద్యుత్ స్తంభాలను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి ప్రజలకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. అదే విధంగా గంగారం మరియు బేతుపల్లి చెరువులలో ఈయన చేసే అభివృద్ధి కార్యక్రమాలను ఎ మ్మెల్యే డా. రాఘమయి తో పాటు ఇరిగేషన్ శాఖ ఈఈ శ్రీనివాసరావు, డిఈ వెంకటేశ్వరరావులతో కలిసి పరిశీలించారు. అదే విధంగా గంగారం గ్రామంలోని గ్రామచెరువు మరియు గ్రామం కంతంభూములు గత ప్రభుత్వం హయంలో కబ్జాలకు గురయ్యాయని, దర్యాప్తు జరిపి కబ్జా చేసినటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పక్కనే ఉన్న అధికారులకు కబ్జాలకు గురైన చెరువు మరియు గ్రామ కంతం భూములు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ మరియు రాష్ట్ర నాయకులు డా. దయానంద్ విజయ్ కుమార్‌లను వైఎస్ ఎంపిపి దాసరి వెంకట రామిరెడ్డి, దాసరి మధుమోహన్ రెడ్డి కుటుంబీకులు వారిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, కమల్‌పాషా, దొడ్డా శ్రీనివాసరావు, కోలగట్ల చెన్నకేవశ్వరరావు, కావేటి అప్పారావు, కరాటే రమేష్, జల్లిపల్లి వాసు, కర్నాటి వెంకట్రావు, కోటమర్తి జవహర్‌లాల్, కోటమర్తి రమేష్, సిమటా వెంకటేశ్వరరావు, బాలాజీ, కొండలా చిన్నబాబు, ముత్యాలరావు, మోహనాచారి తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తాం

## - రైతులు అధైర్యపడొద్దు : ఏడీఏ అఫ్జల్ బేగం

*చంద్రుగొండ, జూన్ 6 - ప్రభాతవార్త:*

పచ్చిరొట్ట విత్తనాలు అర్హులైన రైతులందరికీ పంపిణీ చేస్తామని అశ్వారావుపేట డివిజన్ సహాయ సంచాలకులు ఎండీ అఫ్జల్‌బేగం అన్నారు. జీలుగులు విత్తనాలు కోసం రైతుల ఎదురు అనే కథనానికి స్పందించిన ఆమె చంద్రుగొండలో పర్యటించారు. స్థానిక రైతు వేదికలో రైతులతో కొద్ది సేపు మాట్లాడిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియాతో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలోని




అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు 3 వేల క్వింటాల్ల జీలుగు విత్తనాలు అవసరం ఉన్నట్లు ప్రతిపాదనలు పట్టామన్నారు. అయితే నియోజకవర్గం మొత్తం 1250 క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయన్నారు. చంద్రుగొండ మండలానికి రెండో విడతగా వచ్చిన విత్తనాలు మొలకశాతం తకునకవ చేయడంతో ఆ లాట్‌ను వెనక్కు పంపించామన్నారు. ఒకటి రెండో రోజుల్లో మరో లోడు విత్తనాలు వస్తున్నాయని, మొలకశాతం నిర్ధారణ అనంతరం రైతులకు పంపిణీ చేస్తామనానరు. డివిజన్‌లో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు 46 వేల ఎకరాల్లో వరి, 18 వేల ఎకరాల్లో పత్తి, 4 వేల ఎకరాల్లో మిర్చ, 7 వేల ఎకరాల్లో మొక్కజొన్న, ఇతర పంటలు సాగు చేయనున్నట్లు చెప్పారు.

## రాజుతండాలో బడిబాట

*తుంగతుర్తి, జూన్ 6 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గుడితండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాజుతండా ప్రధానోపాధ్యాయులు గోసుల వెంకన్న ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, స్వయం సహాయక గ్రూఫ్ సభ్యులతో, విద్యార్థులు తల్లిదం డ్రులు, పూర్వ విద్యార్థులు, విద్యార్ధులు, గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ లకావత్ బిచిలి, అంగన్‌వాడీ టీచర్ గుగులోతు రజిత, గుగులోతు నర్సింగ్ నాయక్, పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### పని ప్రదేశంలో ప్రతిఒక్కరు భాధ్యతయుతంగా పనిచేయాలి : జీఎం



*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త6:*

ప్రమాదాలు లేని సింగరేణి సంస్థ కోసం సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు అధికారి పనిచేయాల్సి న అవసరం ఉందని ఏరియా జీఎం జాన్‌ఆనంద్ సూచించారు. ఈ సందర్భంగ గరువారం జేకే ఓసీలో జరిగిన ప్రమాదాల నివారణ అవగాహన సదస్సు లో అయన పాల్గొని మట్లాడుతూ, పనిప్రదేశంలో అనుభవం కలిగిన కార్మికులు, సూపర్‌వైజర్లు, అదికారుల మాటలను, సూచనలను, సలహాలను కచ్చితంగ కార్మికులు పాటించాలన్నారు. యంత్రాలపని గంటలను పెంచాలని, సంస్థ బొగ్గు ఉత్పత్తి లక్ష్యన్ని సాధించాలన్నారు. ఈ సమావేశంలో ఓసీ పీలో బొల్లెం వెంకటేశ్వర్లు, మేనేజర్ పూర్ణచందర్‌రావు, నర్సి oహారావు, చిన్నయ్య, గుర్తింపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

### ఇఫ్టూ మహాసభల వాల్‌పోస్టర్స్ ఆవిష్కరణ



*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త6*

ఇఫ్టూ ఏరియా మహసభల వాల్‌పోస్టర్స్ ను శనివారం జేకే సివిల్, బాయిల్డ్ రైస్‌మిల్, మున్సి పల్ ఫిల్టర్‌బెడ్, రైస్‌మిల్ హమాలీ మస్టర్‌అడ్డాల వద్దఆవిష్కరించారు. ఈసందర్భంగ ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్‌షావళి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్‌కోడ్‌లనుబిజేపి ప్రభుత్వం తొలగించేందుకు ప్రయత్నించిదన్నారు. ఈ చట్టాలను తెలంగాణలో అమలు చేయవద్దన్నారు. ఇదిఇలా ఉండగ ఈ నెల 9వ తేదిన చంద్రకృష్ణమూర్తి విజ్ఞాన కేంద్రంలో ఈ మహసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంత చేసేందుకు ప్రతి సంఘంటిత, అసంఘటిత కార్మికులుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాయం వెంకన్న, గుగులోత్ రాజేష్ వీరన్న, సదాశ్రీను ,రాజేవ్వరి, సైదా, మంజుల తదితరులు పాల్గొన్నారు.

### ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం

*తుంగతుర్తి, జూన్ 6 ప్రభాతవార్త:*

తుంగతుర్తి మండలం రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంపటి గ్రామంలో వైద్యుల ఆధ్వర్యంలో గురువారం ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు వారివారి ఏరియా పరిధిలో ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, ఆరోగ్య సేవల గురించి, ఆరోగ్య శ్రీ తదితర వాటి గురించి గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఆశా కార్యకర్తల పరిధిలో క్షయ రోగులు, కుష్టు రోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులున్న వారిని గుర్తించి వైద్యశాలకు తీసుకరావాలని తెలిపారు. గర్భిణీలు నెలవారి టీకాలు వేయించుకుంటున్నారా లేదా మందులు తీసుకుంటున్నారా అని ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తుండానలి తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సురేష్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ నర్స య్య, హెచ్‌ఈవోలు సముద్రాల సూరి, రవికుమార్, సైదమ్మ, జానకమ్మ, ఖాజాబీ, యాదగిరి గాజుల సోమయ్య, చారి, నాగరాజు, నవీన్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం

## లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం

### మందుబాబులకు అడ్డాలుగా మారుతున్న సెగ్రిగేషన్ షెడ్లు

### చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

### ప్రజాధనం దుర్వినియోగం



**భువనగిరి, ప్రభాతవార్త :**

మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పల్లెల్లో తడి, పొడి చెత్తలను వేరు చేసి సేంద్రియ ఎరువులను తయారు చేయాలనే మహోన్నత లక్ష్యంతో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు నిరూపయోగంగానే అనేక గ్రామాల్లో దర్శనమిస్తున్నాయి. లక్షలు వెచ్చించి నిర్మించిన చెట్లు లక్ష్యం నెరవేరకుండా నిరూపయోగంగా దర్శనం ఇవ్వడమే కాకుండా మందుబాబులకు అడ్డాలుగా మారుతున్న సంఘటనలు జిల్లాలో అనేకం ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో 421 గ్రామపంచాయతీలు ఉండగా ... అందులో 416 గ్రామాల్లో సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణానికి (తడి,పొడి చెత్త వేరు చేసే నిర్మాణ షెడ్లు) రూ.2,50వేల చొప్పున నిధులు మంజూరు చేశారు.

ఈ షెడ్ల నిర్మాణాలకు కోట్ల రూపాయలు మంజూరు అయిన అధికారుల పర్యవేక్షణ కొట్టొచ్చినట్లు కనిపిస్తుండడంతో ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యం నెరవేరకుండానే గాడి తప్పుతున్న వాతావరణం పల్లెల్లో కనిపిస్తుంది. ఇదిలా ఉండగా జిల్లా పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీలు మాత్రం గ్రామాల్లో సేకరించిన చెత్తను సేగ్రిగేషన్ షెడ్లకు తరలించి, తడి, పొడి చెత్తను వేరే



చేస్తున్నప్పటికి సేంద్రియ ఎరువులను తయారు చేయడానికి సంబంధిత గ్రామపంచాయతీ కార్మికులకు స్పష్టమైన అవగాహన కల్పించకపోతుండడంతో ప్రభుత్వ ఆశయం నీరు గారి పోతుందే తప్ప లక్ష్యం నెరవేరడం లేదు. కొన్ని సెగ్రిగేషన్ షెడ్లు గ్రామాలకు సమీపంలోనే నిర్మించడంతో తడి, పొడి చెత్త సేకరణ దేవుడెరుగు కానీ నిత్యం బంబుబాబులకు అడ్డాలుగా మారుతున్న సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లాలో లేకపోలేదు. అనేక గ్రామాల్లో నేటికి డంపింగ్ యార్డులు సైతం అసంపూర్తిగానే ఆగిపోయిన సంఘటనలు ఉన్నట్లు సమాచారం. రామన్నపేట, మోటకొండూర్, ఆలేరు మండలాల పరిధిలోని కొన్ని గ్రామాల్లో నిర్మించిన సెగ్రిగేషన్ చెట్లు నిరూపయోగంగా మారాయి తప్ప ప్రజలకు ఉపయోగకరంగా లేవన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇదే పరిస్థితి జిల్లాలో మరికొన్ని గ్రామాల్లో లేకపోలేదు. ప్రభుత్వం కొండంత లక్ష్యంతో గ్రామాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు సేంద్రియ ఎరువులను తయారు చేసి రైతుల అవసరాల నిమిత్తం అమ్మితే గ్రామపంచాయతీలకు అదనపు ఆదాయ వనరులు చేకూరుతాయనే ఆశయంతో ఈ సెగ్రిగేడ్ల నిర్మాణానికి గత ప్రభుత్వం నిధుల మంజూరుకు పచ్చ జెండా ఊపింది. అనేక గ్రామాల్లో ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యం ఒకదారి అయితే అధికారుల ఒత్తిడితో సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించారే తప్ప ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా తడి, పొడి చెత్తలను వేరు చేయకపోవడమే కాకుండా నిరూపయోగంగా వదిలేస్తుండడంతో లక్షల రూపాయలతో నిర్మించిన సేగ్రిగేషన్ షెడ్లు నిరూపయోగంగా మారుతున్నాయి. ప్రభుత్వం ఏ లక్ష్యంతో అయితే సెగ్రిగేషన్ చెట్లను నిర్మించారో ఆ లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం మేల్కొని తడి, పొడి చెత్త సేకరణను వేరు చేయడంతో పాటు సేంద్రియ ఎరువులను తయారు చేయడానికి స్థానిక గ్రామపంచాయతీ సిబ్బందికి ఎప్పటికప్పుడు స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు లక్షల రూపాయలతో నిర్మించిన సేగ్రిగేషన్ చెట్లను వినియోగంలోకి తెచ్చేందుకు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా వెంకయ్య స్వామి గుడి వార్షికోత్సవం



**దమ్మపేట, జూన్ 6 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబ మందిరంలో గల వెంకయ్య స్వామి గుడి వార్షికోత్సవ వేడుకలు



గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అలంకరణలు నిర్వహించారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. మద్యాహ్నం స్వామివారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## పేటలో బడిబాట కార్యక్రమం



**అశ్వారావుపేట రూరల్, జూన్ 6 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంప్లెక్స్ హెచ్ఎం పి హరిత ప్రారంభించి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ వరకూ ప్రతీరోజు బడిబాట కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం బడిఈడు



పిల్లలందరిని బడిలో చేర్పిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలగండి హుండీ ఆదాయం లెక్కింపు



**అశ్వారావుపేట రూరల్, జూన్ 6 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం లెకి ్కంచడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి బెయిల్‌సింగ్ ఆధ్వర్యంలో ది.12.04.2024 నుండి 06.06.2024 వరకూ వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా రూ.58,665లు వచ్చినట్లు తెలిపారు. . ఈ కార్యక్రమంలో మేనేజర్ బి సూర్య ప్రకాష్, సర్పంచ్, గ్రామ పెద్దలు నరాల శ్రీనివాస్, ఆలపాటి నరేంద్ర, జక్కుల జగదీష్, నారం జగదీష్, నల్లపు నర్సింహారావు, అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## కూటమి ప్రభుత్వానికి చౌదరి సంఘం శుభాకాంక్షలు



**దమ్మపేట,ఏజెన్సీ,జూన్,6,ప్రభాతవార్త**

;ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలలో అత్యంత భారీ విజయంతో విజయదుందబి మ్రోగించి రాష్ట్ర ప్రభుత్వన్ని ఏర్పాటు చేస్తున్న తెలుగుదేశం,జనసేన,బిజేపి కూటమికి దమ్మపేట చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోతినేని వెంకట్రావు శుభాకాంక్షలు తెలియచేశారు,ఈ సందర్భంగా వారు మట్లాడుతూ చంద్రబాబు నాయుడు 4 సారి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించిన ఆంధ్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.రెండు రాష్ట్రలుగా విడిపోయినా,మానసికంగా ఎప్పుడు కలిసె ఉన్నమని.రెండు తెలుగు రాష్ట్రల ముఖ్యమంత్రులు సమన్వయంతో కలిసి అభివృద్ది చేయలని కోరారు.ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డిపాటి సత్యం,కార్యదర్శి పెనికలపాటి కృష్ణయ్య.ట్రెజర్ యలమర్తి కిషోర్ కుమార్, ఉపాధ్యక్షులు అల్లాడి రమాదేవి,పారుపల్లి వీరభద్రరావు,కొంకా శ్రీనివాస రావు, తూమాటి మల్లేశ్వరావు,ఈలప్రోలు కిరణ్ బాబు,బొల్లా మోహన్ రావు, మల్లెంపల్లి కృష్ణరావు,పెనికలపాటి హరినాయుడు పాల్గోన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, జూన్ 6 ప్రభాతవార్త:**

మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం పరామర్శించారు. మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన దొడ్డా కృష్ణయ్య, కర్లపూడి బాలు, నున్నా చంద్రరావు, కందుల భిక్షం, దొండపాటి చెన్నారావు కుమార్తెలు అనారోగ్య సమస్యలతో వివిధ హాస్పిటల్స్ లో చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో వారిని పరామర్శించిన జారె వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. ఎటువంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని పేర్కొన్నారు.

## వైద్యులకు ఆశా కార్యకర్తల వినతి

**దమ్మపేట, జూన్ 6 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు నష్టం కలిగించే పరీక్ష పెట్టే నిర్ణయాన్ని ఎ ం ట న ఉపసంహరించుకోవాలని కోరుతూ గురువారం మండలంలో దమ్మపేట, పట్వారిగూడెం పిహెచ్‌సిల వైద్యులకు ఆశాలు వినతిచేసుకున్నారు. ఈ క్రమంలో సిఐటియు అనుబంధ ఆశా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో వివిధ రకాల వైద్య సేవలు అందిస్తూ సీనియార్టీ ఉన్న ఆశాలకు మరలా కొత్తగా పరీక్ష నిర్వహించి జ్ఞాపకశక్తిని నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు వేతనం ఇవ్వాలని, ఇతర డిమాండ్‌లు, సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునీత, శారద, శ్రీలత, రజని, రమణ, పద్మ, నారాయణమ్మ, వరలక్ష్మి, సంధ్య, సమ్మక్క, రాణి పాల్గొన్నారు.

# వివాదాస్పదంగా మారిన అడ్డుకట్ట

**-వరద నీరు పోకుండా అడ్డుకట్ట-వర్షాకాలం వస్తే రహదారి మునక వేస్తుంది**
**-సమస్య పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి -చిమ్నా తండా గ్రామస్తులు**

**కారేపలి, జూన్ 6, ప్రభాతవార్త :** సింగరేణి మండలం పాత కమలాపురం గ్రామపంచాయతీ చిమన తండా గ్రామ సమీపంలో గల డొంక రహదారి మార్గం ప్రక్కన అడ్డుకట్ట వేయడంతో వివాదాస్పదంగా మారుతుంది. ఏళ్ళ తరబడి గల రహదారి మార్గం ప్రస్తుతం గ్రామానికి చెందిన కొంతమంది





రైతులు వర్షపు నీరు వెళ్లకుండా అడ్డుగా కట్ట కట్టడంతో వర్షాకాలం సీజన్లో సదరు రోడ్డు మునక వేసే ప్రమాదం ఉందని ఆ సమస్యను అధికారులు చొరవ చూపి పరిష్కరించాలని పాతకమలాపురం పంచాయతీలోని చిమ్నా తండా గ్రామస్తులు కోరారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కొత్త కమలాపురం పంచాయతీలోని చిమ్మా తండా గ్రామంలో పొలాలకు వెళ్లే డొంక మార్గం ఉన్నది. ఈ డొంక మార్గానికి సరైన రహదారి లేకపోవడంతో తాజా మాజీ సర్పంచ్ గూగులోత్ పద్మమంగ్యా నాయక్ ప్రత్యేక చొరవ చూపించి గ్రావెల్ రహదారి మార్గాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ మార్గం మధ్యగుండా వర్షపు వరద నీరు వ్యవసాయ పొలంలో నుండి సమీపంలోని వాగులోకి వెళ్తుంది. ప్రస్తుతం ఈ వర్షపు నీరు పొలాల్లోకి రావడంతో తమ వ్యవసాయ భూములు పాడైపోతున్నాయంటూ ఆ వ్యవసాయ భూములకు సంబంధించిన గుగులోత్ వస్య, భూక్య రవి, గుగులోత్ శ్రీను, గుగులోతు రాజు, గుగులోతు రాములు ఎక్కడికి అక్కడ కట్లఉ కట్టుకున్నారు. దీంతో వర్షాకాలం సీజన్ రావడంతో మరల వర్షాల దాటికి వచ్చే వరద నీరు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో ఈ డొంక రహదారి మునక వేసే ప్రమాదం ఉందంటూ ఆ రహదారి మార్గానికి అవతలు ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి మార్గం సుమారు 200 ఎకరాల కు సంబంధించి వంద మంది రైతులకు ఉపయోగివడుతుంది. దీంతో పాటుగా పంచాయతీకి సంబంధించిన డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనానికి సైతం ఇదే రహదారి మార్గాన్ని వినియోగిస్తున్నారు. ప్రస్తుతం వరద నీటికి అడ్డుగా కట్ట వేసిన రైతులు కట్టలు తొలగించకపోతే ఈ రహదారి మార్గం నడవడానికి అనుకూలంగా ఉండదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన గ్రామస్తులు, రైతులు గురువారం కట్టవేసిన రైతులతో మాట్లాడేందుకు ప్రయత్నించినా సదురు రైతులు కాలవ తీసేందుకు ససేమీరా అనడంతో గ్రామస్తులు నిమ్మకుండిపోయారు. ఇప్పటికే ఈ విషయంపై ఎంపీడీవోకు వినతిపత్రం సైతం ఇచ్చినట్లు మాజీ సర్పంచ్ గుగులోతు పద్మమంగ్యా నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల మంగ్యా నాయక్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి వరద వ్యవసాయ భూముల్లో నుంచి వాగులోకి వెళ్తుందని ప్రస్తుతం



కింది రైతు కట్టడంతో ఆ పై రైతు ఇలా రహదారి వరకు అడ్డుగా కట్టులు కట్టుకున్నారని దీంతో వర్షాకాలంలో తీవ్ర సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉంటుందని గ్రామస్తులను, రైతులను సమన్వయం చేసి సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నించామని అయినా వినడం లేదన్నారు. అధికారులు చొరవ చూపి రైతుల సమస్యకు పరిష్కారం చూపెట్టి సమస్య జటిలం కాకుండా చూడాలని కోరారు. కాగా మల్లాది వెంకట్రావు, చెరుకుమళ్ళ శ్రీను, కొత్త సత్యనారాయణ, గుగులోతు వీరు నాయక్, తోటకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రహదారి దగ్గర ఉన్న కట్టను తొలగించకపోతే తమ వ్యవసాయ భూములకు వెళ్లడానికి వ్యవసాయ సీజన్లో రహదారి మార్గం ఉండదని, అధికారులు చొరవ తీసుకొని ఇతర రైతులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

# సర్కారు బడుల్లోని నాణ్యమైన విద్య

**కారేపల్లి, జూన్ 6,, ప్రభాతవార్త :** సకల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా బోధన బోధించబడుతుందని, విద్యార్థి మేధో శక్తికి తగిన విధంగా విద్యాబోధన ఉంటుందని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య అన్నారు. సర్కారు బడుల్లో నమోదు పెంచడమే లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట (6-11 వరకు) కార్యక్రమం గురువారం ప్రారంభమైంది ఈ బడిబాట కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ సౌజన్య ఆధ్వర్యంలో కారేపల్లిలో ర్యాలీ చేపట్టి, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సౌజన్య మాట్లాడుతూ ఈ బడిబాట కార్యక్రమంలో 2024-25 విద్యా సంవత్సరానికి పాఠశాల వయసు పిల్లలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, భమిష్యత్తులో విద్యార్థికి ఉపయోగపడే వధంగా విద్య బోధన ఉంటుందని అన్నారు. విద్యార్థికి బట్టి పట్టించే విధానానికి స్వస్తి పలికి, మేధోసంపత్తితో స్వయంగా ఆలోచింపజేసే ధోరణి విద్యార్థికి కల్పించడంలో సర్కారు బడుల



ఉపాధ్యాయులు ప్రత్యే శ్రద్ద వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ వివోనాయిని కృష్ణవేణి, అధ్యాపకులు సంధ్యారాణి, ఎండి సమీన కౌసర్, శ్రీలత, కృష్ణవేణి, ఉపాద్యాయులు,విజయలక్ష్మి విజయ మమత, నూర్జహాన్, స్వాతి, కవిత పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజితో రైతుకు తీవ్ర నష్టం

## అధికారులకు మొరపెట్టుకున్న ప్రయోజనం లేదని ఆవేదన

**వైరా, జూన్06,ప్రభాతవార్త:** మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం వలన మంచినీటి పైప్‌లైన్ లీకేజి వలన ఓ రైతు తీవ్రంగా నష్టపోతున్నాడు. ఒకరోజు కాదు రెండు రోజులు కాదు ఏకంగా గత ఆరు నెలలుగా ఈ లీకేజీ ద్వారా మంచినీరు పొలంపై వరదల ప్రవహిస్తున్న అధికారులకు మాత్రం కనీసం కనువిప్పు కలగడం లేదు. పొలం రైతు ఆరు నెలలుగా అధికారులకు సిబ్బందికి మొరపెట్టుకున్న ప్రయోజనం లేకఉండా పోయింది. దీంతో కడుపు మండి సదరు రైతు తన పొలంపై ప్రవహించిన మిషన్ భగీరథ నీటిని పైప్‌లైన్ లీకేజీ తన అనుభవిస్తున్న బాధను వివరిస్తూ ఓ వీడియో చేసి సోషల్ మీడియాలో పెట్టాడు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతుంది. వైరా మండలంలోని అష్ణగుర్తి గ్రామ చెరువు సమీపంలో రైతు గుత్తా రాంబాబు పొలంలో ఉన్న మిషన్ భగీరథ 700 డయ పిసిసిబి పైప్‌లైన్ గత ఆరు నెలలుగా లీక్ అవుతుంది. కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలో ఉన్న ముకిరి వీల్స్ పైన మిషన్ భగీరథ పథకం నుంచి పొద్దుటూరు అష్ణగుర్తి గ్రామాల ద్వారా ఎర్రుపాలెం మండలం బోనకల్ మధిర మండలాలకు ఈ పైప్‌లైన్ ద్వారా మంచినీరు 24 గంటలు సరఫరా అవుతుంది. దీంతో ప్రతిరోజు ఈ లీకు వదనద వేలాది లీటర్ల మంచినీరు వృధాగా పోతున్న మిషన్ భగీరథ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. ఈ మంచినీటి లీకేజి వలన మిరప పంట సుమారు రూ.2.50లక్షలు నష్టాన్ని చవి చూశానని రైతు గుత్తా రాంబాబు వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన పొలాన్ని ఎకరం రూ.40వేలకు కౌలుకు ఇవ్వగా నీటితో పొలం బురదమయం కావడంతో కౌలుకు తీసుకున్నరైతు పంటను సాగు చేయలేని వదిలేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. పొలం బురదమయంగా మారడంతో ట్రాక్టర్‌తో దున్నే పరిస్థితి కూడా లేకుండా పోయిందని పేర్కొన్నారు. తన బాధను కనీసం అధికారులు పట్టించుకోవడం లేదని



అందుకే తాను వీడియో చేసి సోషల్ మీడియాలో పెట్టానని వివరించారు. వేసవిలో చుక్కనీరు వృధాగా పోకూడదని జిల్లా కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులకు అనేకసార్లు ఆదేశించినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే లీకేజీ మరమ్మత్తులు చేస్తారని వేచిచూడాల్సిందే.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మజ్జిగ, స్వీట్లు పంపిణీ



**కారేపల్లి, జూన్ 6, ప్రభాతవార్త :** తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వేసవిలో ప్రజలకు అవసరమైన మజ్జిగ, స్వీట్లు పంపిణీ కార్యక్రమం గురువారం కారేపల్లి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో జరిగింది. ఏపూరి శేషయ్య రాంబాయమ్మల జ్ఞాపకార్థం గుడ్ మార్నింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంల చేపట్టారు. గ్రూప్ అడ్మిన్ పుచ్చకాయల శ్రీనివాసరావు నేతృత్వంలో ఏపూరి లక్ష్మీనారాయణ భారతి దంపతుల ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపూరి రంగయ్య, కిషన్ రావు, నాగేశ్వరరావు, వీరయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గుడ్ మార్నింగ్ గ్రూప్ సభ్యులు వడ్డే వెంకటయ్య, నెహ్రు, రాకేష్, సురేష్, నరేష్, మల్లయ్య, మోహన్, చారి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపైన మురికినీరు

**10రోజులుగా పట్టించుకోని వైనం**
**మీడియా రాకతో హుటాహుటిన పనులు**






**కారేపల్లి, జూన్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాత కమలాపురం పంచాయితీ బోటితండా గ్రామంలో రోడ్డుపైనే మురికినీరు దర్శనమిస్తుంది. బోటితండా గ్రామంలోని భూక్యా సోములు, భూక్యా జీవన్ ఇంటి నుండి వచ్చే నీరు సైడ్ కాల్వలోకి వెళ్ళకుండా పక్క ఇంటి వ్యక్తి రోడ్డుపైన అడ్డంగా మట్టి పోశారు. ఈ విషమై జీవన్, తరుణ్‌లు పంచాయితీ కార్యదర్శి రోజాకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఈ క్రమంలో గురువారం బాధితులు విషయాన్ని మీడియా దృష్టికి తీసుకోనివచ్చారు. వెంటనే ఈ విషయంపై పంచాయితీ కార్యదర్శి రోజా దృష్టికి తీసుకొని వెళ్ళగా ఇప్పటికే ఆ విషయం తమ దృష్టికి వచ్చిందని ఆ ఇంటి పక్కన ఉన్న శ్రీను అనే వ్యక్తికి మట్టి తీయమని చెప్పామని, రోడ్డుపైన పోసిన మట్టి తీశాడు. కానీ కాల్వ మట్టి తీయలేదని ఈ రోజు పంచాయితీ సిబ్బందితో మట్టి తొలగిస్తామని పేర్కొన్నారు. సాయంత్రం పంచాయితీ సిబ్బంది సహాయంతో హుటాహుటిన మట్టిని తొలగించి సైడ్ కాల్వలోకి నీరుని పంపించారు.

## వర్షానికి నిలిచిపోయిన 25వేల టన్నుల బొగ్గు

### లక్ష క్యూబిక్ మీటర్ల ఓబికి అంతరాయం
### సత్తుపల్లిలో 30 మి.మీటర్ల వర్షం



సత్తుపల్లి, జూన్ 06, (ప్రభాతవార్త):

సత్తుపల్లిలో బుధవారం రాత్రి కురిసిన వర్షం ప్రభావం మూలంగా జలగం వెంగళరావు మరియు కి స్టార౦ ఓపెన్ కాస్టు గనులలో బొగ్గుకు మరియు మట్టి వెలికి తీతకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సత్తుపల్లిలో రాత్రికి రాత్రే కురిసినటువంటి వర్షం 30 మి.మీటర్ల నమోదు కాగా, ఈ అకాల వర్షం మూలంగా పై రెండు ఓసీలలో విపరీతంగా వర్షపు నీరు చేరడంతో 25వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోగా, లక్ష క్యూబిక్ మీటర్ల మట్టికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షం ప్రభావం మూలంగా ఎక్కడి వాహనాలు అక్కడే గనుల్లో నిలిచిపోయాయి. ఓసీలలోకి చేరినటువంటి నీరును పైపుల ద్వారా వెలికి తీయిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు ప్రహ్లాద్, ఎంవి. నర్సింహరావులు తెలిపారు. గురువారం నుండి బొగ్గుకు ఏవిధమైనటువంటి అంతరాయం లేకుండా ఉత్పత్తి జరుగుతున్నట్లు వారు తెలిపారు.

## వర్షం, గాలిదుమ్ము,వర్షం బీభత్సానికి విద్యుత్‌కు అంతరాయం

*దెబ్బతిన్న 15 విద్యుత్ స్తంభాలు ...25 కేవి ట్రాన్స్‌ఫారం*

*రూ. 2.50 లక్షల విలువైన సామాగ్రి నష్టం*

*రాత్రికి రాత్రే విద్యుత్‌ను పునరుద్దరించిన విద్యుత్‌శాఖ*

సత్తుపల్లి, జూన్ 06, (ప్రభాతవార్త):





సత్తుపల్లిలో బుధవారం రాత్రి విపరీతమైన గాలిదుమ్ము, వర్షం బీభత్సానికి సత్తుపల్లి డివిజన్‌లో పలు మండలాల్లోని గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు మరియు ట్రాన్స్‌ఫారం దెబ్బతినడంతో గ్రామాల్లో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం జరిగింది. బుధవారం రాత్రి వచ్చిన అకాల వర్షం, గాలిదుమ్ము ప్రభావంగా సత్తుపల్లి డివిజన్‌లోని సత్తుపల్లి, వేంసూరు, తల్లాడ, ఏన్కూరు సెక్షన్‌ల పరిధిలో దాదాపు 15 విద్యుత్ స్తంభాలు మరియు 25 కేవి ట్రాన్స్‌ఫారం దెబ్బతినడం జరిగింది. అదే విధంగా ఈదురుగాలుల మూలంగా వేంసూరు మండలంలోని పల్లెవాడ సమీపంలో వెదురుగడలు గూడూరు, లంకపల్లి విద్యుత్ లైన్‌లపై పడటంతో వైర్లు తెగి ఆయా ప్రాంతాల వారికి తీవ్ర విద్యుత్ అంతరాయం కలిగింది. అదే విధంగా సత్తుపల్లిటౌన్‌లో గౌరిగూడెం 33 కెవి ఫీడర్ పరిధిలో పిడుగుల వల్ల నాలుగు 33 కెవి పిన్ ఇన్సులేటర్లు దెబ్బతినడం జరిగింది. అదే విధంగా పట్టణంలోని ద్వారకాపూర్ కాలనీ, సదాశివునిపాలెంలో ఎల్‌టి పోల్ దెబ్బతినడం జరిగింది. ఈ వర్షం గాలిదుమ్ము ప్రభావంగా ప్రజలకు విద్యుత్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సత్తుపల్లి డివిజనల్ ఇంజనీర్ ఎల్. రాములు ఆధ్వర్యంలో వారి సిబ్బంది రాత్రికి రాత్రే యుద్ద ప్రాతిపధిక దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు మరియు తెగి పడిన విద్యుత్



వైర్లను పునరుద్దరించి ప్రజలకు యుద్ద ప్రాతిపధికన విద్యుత్‌ను సరఫరా చేయడం జరిగిందని డిఈ ఎల్. రాములు గురువారం ప్రభాతవార్తకు చెప్పారు. గాలి దుమ్ము, వర్షం బీభత్సానికి దాదాపు రూ. 2.50 లక్షల విలువైన సామాగ్రికి నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ లైన్ల మరమ్మతులు, సబ్ స్టేషన్‌ల మరమ్మతులు నిర్వహిస్తున్నామని, విద్యుత్ లైన్లలో ఎక్కడైనా లోపాలు ఉన్నట్లయితే తమ సిబ్బందికి తెలియజేయాలని డిఈ రాములు కోరారు.

## తల్లాడ మండలంలో బడిబాట ప్రారంభం



*తల్లాడ, జూన్ 06, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం మండల విద్యాశాఖాధికారి, అన్నారుగూడెం హెడ్ మాస్టర్ ఎన్. దామోదర ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి





టీచర్లు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఆధ్వర్యంలో బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాదినేని నరసింహారావు, యం. రాజకుమారి, పులి వెంకటేశ్వర్లు, చావా గిరిజా రాణి, సరోజిని, వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గొర్ల సమత తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనలో ప్రపంచంలోనే చైనా ఆదర్శం



*పెనుబల్లి, జూన్ 06, (ప్రభాతవార్త)*

ప్రపంచంలోనే సోషలిజం సమానత్వం అమలుపరచి పేదరిక నిర్మూలన చేపట్టిన దేశం చైనా తప్ప మరొకటి లేదని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాదినేని రమేష్ అన్నారు. శుక్రవారం మండల సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన లంకపల్లి పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణా తరగతులను సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాదినేని రమేష్ మాట్లాడుతూ 15 ఏళ్ళలో ఆర్థిక వ్యవస్థ భారీగా పెరిగిందని బిజెపి చెబుతోందని, వాస్తవంగా ఆర్థిక వ్యవస్థ పెరిగింది కార్పోరేట్ శక్తుల్లో తప్ప



ప్రజల్లో కాదన్నారు. దేశ వ్యాప్తంగా 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో 80 కోట్ల మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని, అందుకే రేషన్ బియ్యం ఇస్తున్నామని చెప్పుకుంటున్న ప్రధాని జిడిపి రేటు పెరుగుదలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. హిందుత్వం ఏజెండాతో అనేక మతాలపై దాడులు నిర్వహిస్తూ విధ్వంసం సృష్టిస్తుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు,కుతంత్రాలపై ప్రశ్నిస్తున్న వారిపై దాడులు, కేసులు బనాయిస్తూ దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న రాజకీయ శిక్షణా తరగతులకు పలు గ్రామాల నుండి సిపిఎం సీనియర్ నాయకులు మూడు దూప్‌సింగ్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు, గుడిమెట్ల బాబు, తడికమళ్ళ చిరంజీవి, మిట్టపల్లి నాగమణి, నాగ బాలకృష్ణ, ప్రసాద్, రామకృష్ణ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.





**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## పశువుల మాంసం పట్టివేత



*కల్లూరు, జూన్ 06, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని హనుమతండా చెక్‌పోస్ట్ వద్ద 120 బస్తాలు, ఆరు టన్నుల పశువుల మాంసం పట్టుకున్నట్లు కల్లూరు ఎస్సై షాకీర్ తెలిపారు. విశాఖపట్టణం నుంచి హైద్రాబాద్‌కు వాహనంలో అక్రమంగా సరైన ఆధారాలు లేవని, వాహనం వెళ్తున్న వాహన సమాచారం మేరకు అదుపులోకి తీసుకుని పంచనామా కొరకు హైద్రాబాద్ పరీక్షా కేంద్రానికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి మమత, సిబ్బంది రామకృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో బడిబాట ప్రారంభం



*కల్లూరు, జూన్ 06, (ప్రభాతవార్త)*

కల్లూరు మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాట కార్యక్రమాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ నెల 19వ తేదీ వరకు బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడం, అంగన్‌వాడీ పిల్లలను, ఐదు సంవత్సరాలు పూర్తైన వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం, ఏడో తరగతి పాసైన వారిని హైస్కూల్‌లో చేర్పించడం ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను వివరిస్తూ, తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దామోదర ప్రసాద్, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ పులి సాంబశివుడు, ఏపిఎం వెంకట్రా మారావులు తమ శాఖల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలలను తట్టుకునేందుకు ప్రత్యేక కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలలో కమిటీల వారీగా స్థానిక ఉద్యోగుల సహకారంతో బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వారి ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు, విఏఓలు, ఐకెపి, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామ సమైక్యలు, ఎన్జీఓలు, పట్టభద్రులు, గ్రామ ప్రముఖుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో ముందుకు తీసుకెళుతున్నట్లు వారు తెలిపారు.

## నూతన దంపతులకు అవగాహన

*కల్లూరు, జూన్ 06, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని చెన్నూరు, కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రులలో ఆశాలకు, నూతన దంపతులకు తాత్కాలిక పద్ధతులపై వైద్యులు నవ్యకాంత్ తబసుం



అవగాహన కల్పించారు. నూతన దంపతులు బిడ్డ బిడ్డకు వ్యత్యాసాన్ని ఉండేం దుకు తల్లీ బిడ్డకు ఆరోగ్యం కోసం గ్రా మాల్లో అవగాన కల్పించాలని, వర్షాకా లంలో తరుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో ఇంటింటికి జ్వర సర్వే నిర్వహించాలని, ఆశాలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఆశాలు ప్రజలందరికి అందుబాటులో ఉండి, సేవలందించి మన్ననలను పొందాలని వైద్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు రామారావు, శ్రీకర్, ఆరోగ్య కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పాలకులను నిలదీసేలా యువత ఉండాలి






## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

*కామేపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:*

యువత అంటే పాలకులను ప్రశ్నించే వాళ్ళుగా ఉండాలే గానీ.... బానిసలుగా ఉండొద్దని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో గురువారం ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు జరిగాయి. తొలుత సంఘం బిగిపిడికిలి జెండాను అధ్యక్షులు ప్రేమ్‌సింగ్ ఆవిష్కరణ చేయగా, సంఘం కార్యదర్శి ఎస్వీ రాకేష్ అమరులకు సంతాపం ప్రవేశపెట్టగా, 2 నిమిషాలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సభలో గుమ్మడి నర్సయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. అనంతరం రాజకీయాలు, కులం, మతం చుట్టూ తిప్పుతూ యువతకి ఉపాధి అవకాశాలు మరిచారన్నారు. 2013లో 2.1శాతం ఉన్న నిరుద్యోగం 8.1శాతంకి పెరిగిందన్నారు. జిల్లాలో అనేక ఖనిజ సంపదలు ఉన్నా, యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదని అన్నారు. ప్రజా ప్రతినిధులు అంటే ఇప్పుడు అర్థం మారిందని, దోచుకోవడం, భూతులు మాట్లాడమే రాజకీయం అయిందన్నారు. ఈ పరిస్థితిని యువత మార్చాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కెవిస్ ప్రదీప్ యువత కర్తవ్యాలు అనే అంశాన్ని బోధించారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం నివురు గప్పిన నిప్పులా మారిందన్నారు. "యువత దిన దిన గండం... నూరేళ్ళ ఆయుష్"లా మారిందన్నారు. ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ ఏ ప్రభుత్వాలు విడుదల చేయడం లేదన్నారు. ఉద్యోగ ఉపాది కోసం యువత పోరాడాలన్నారు. అనంతరం జీవ పరిణామం క్లాస్ ను పివైఎల్ మాజీ కార్యదర్శి సీవై పుల్లయ్య బోధించారు. ముగింపు ఉపన్యాసం మాస్ లైన్ పార్టీ జిల్లా సెక్రటేరియల్ సభ్యులు ఆవుల అశోక్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ, పీవైఎల్ సహాయ కార్యదర్శి భరత్ మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మందా సురేష్, కోశాధికారి సంఘం అరుణ్‌కుమార్, సంఘ నాయకులు కామేష్, చందు, మామిడాల వెంకటేష్, పరికపెల్లి మధు, సంపత్, రవీందర్, శివలాల్, చల్లా రాజు, కనకరాజు, సక్రాం తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ విపి.గౌతమ్

*కొణిజర్ల, జూన్06, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల నూతన కార్యక్రమం పనులను జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్






కొణిజర్ల మండలంలోని అమ్మపాలెం, బస్వాపురం గ్రామాల్లో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరితగతిన పాఠశాలల ప్రారంభానికల్లా పూర్తి అయ్యే విధంగా కృషి చేయాలని ఆదేశించి, జరుగుతున్న పనులపై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కొణిజర్లలో ఐకెపి ఆధ్వరనయంలో నడుస్తున్న కుట్టుమిషన్ కేంద్రం నందు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కొరకు సిద్ధం చేస్తున్న యూనిఫాం దుస్తువులను పరిశీలించి త్వరగా సిద్ధం చేసి అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొణిజర్ల మండల ఎంపిడివో రోజారాణి, మండల విద్యాశాఖ



అధికారి మోదుగు శ్యాంసన్, పాల్గొన్నారు.

# జయశంకర్ బడిబాట విజయవంతం చేస్తాం

*నేలకొండపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:*

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడిఈడు పిల్లలు అందరిని బడిలో చేర్పించే లక్ష్యంను నెరవేర్చి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను విజయవంతం చేస్తామని అప్పలనర్సింహపురం ఎంపిఎస్ హెడ్మాస్టర్ కేఎన్‌విఎల్ భవాని వెల్లడించారు. ఈ మేరకు గురువారం అప్పలనర్సింహపురం ఎంపిఎస్ పాఠశాల నందు హెచ్‌ఎం కేఎన్‌విఎల్ భవాని పాఠశాల ఉపాధ్యాయులతో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. బడిఈడు పిల్లలందరిలో దాగి ఉన్న వైయుక్తిక ప్రతిభ పాటవాలను వెలికితీసి, స్వేచ్ఛయుత వాతావరణంలో నాణ్యమైన విద్య ద్వారా



అభివృద్ధి పర్చి వారి వారి అభిలషణీయమైన రంగాలలో ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణ రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ సంకల్పలో భాగస్వాములను అవుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను జయప్రదం చేస్తామని వారు ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ లూరుదు మేరీ, ఉపాధ్యాయులు రమేష్, కిషన్, ఆరంజ్యోతి, సలీమా, రిటైర్డ్ హెడ్మాస్టర్ మానుకొండ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుజూర్‌నగర్ జిల్లా అదనపు న్యాయమూర్తి రాక

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 6 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా నియమించబడిన జిల్లా న్యాయమూర్తి శ్యాంశ్రీ బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా హుజూర్‌నగర్‌కు వస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయవాదులంతా హాజరై పుష్ప గుచ్చాలతో జిల్లా న్యాయమూర్తి శ్యాం శ్రీకి స్వాగతం పలకాలని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తిని సన్మానించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బడి బాట ప్రారంభం

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 6 ప్రభాతవార్త*

2024-25 విద్యాసంవత్సరంలో భాగంగా హుజూర్‌నగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం బడి బాట ప్రారంబించారు. పట్టణంలోని 5వ వార్డులో సుందరయ్యనగర్, ముదిరాజ్ బజార్‌లో ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు ఉచిత పుస్తకాలతోపాటు చక్కని మధ్యాహ్న భోజన వసతి, ఉంటాయన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# కాంగ్రేస్ ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి




*నేలకొండపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:*

గత అసెంబ్లీ ఎన్నికల సందర్బంగా కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా నాయకుడు ఎర్ర శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం పార్టీ జనరల్‌బాడీ సమావేశం మండల సిపిఎం నాయకుడు దుగ్గి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులకు అవసరమైన పెట్టుబడి సాయాన్ని అందించడంతో పాటు రైతు రుణమాఫీని అమలు చేసి తిరిగి రుణాలను అందించాలని ఆయన చెప్పారు. పెరిగిన వ్యవసాయ పెట్టుబడులు, కుటుంబ ఖర్చుల నేపధ్యంలో రైతులకు చేతిలో చిల్లిగవ్వ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల మందుల కొరత లేకుండా సరిపడా అందుబాటులో ఉంచాలని ఆయన చెప్పారు. గ్రామాలలో ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళ స్థలాలు, ఇంటి నిర్మాణ కొరకు రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనియెడల ప్రజలందరిని సమీకరించి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రచ్చ నర్సింహరావు, బెల్లం లక్ష్మీ, మారుతి కొండలరావు, కట్టెకోల వెంకన్న, దేగల వెంకటేశ్వరరావు, శివరామరాజు, బలుసు ప్రమీల, చింతలపాటి భాస్కర్, వాసంశెట్టి నరసయ్య, పోతనబోయిన పెరుమాళ్ళు, సూర్యనారాయణ, మల్లేశ్వరరావు, రావెళ్ళ అజయ్‌కుమార్, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన గోపాల్‌రెడ్డి



*కామేపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు రామ్‌రెడ్డి శ్రీ చరణ్‌రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఎంపి బలరాంనాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు జాటోత్ రాంచందర్‌నాయక్, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేకాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్6 - ప్రభాతవార్త:**

జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం ప్రత్యేకాధికారులతో తాగునీరు, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులు, విత్తనాల లభ్యత, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటి పనులు, బడిబాట, పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో 642 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులన్ని పూర్తి చేయాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు తమ పరిధిలోని పాఠశాలలను తనిఖీలు నిర్వహించి నివేదికలను అందజేయాలన్నారు. ఇప్పటికే 80శాతం పనులు పూర్తి చేశామని మిగిలిన త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చొరవ చూపాలన్నారు. జిల్లాలో 85శాతం పుస్తకాలను మండల కేంద్రాలకు పంపిణీ అయ్యాయని సోమవారం నాటికి పాఠశాలలకు చేరేలా చూడాలన్నారు. జూన్12న విద్యార్థులకు పుస్తకాలు అందేలా ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 1299 పాఠశాలలకు అవసరమైన 63,399 యూనిఫాంలకు 50,300పూర్తి అయ్యాయని మిగిలినవి 13,099 యూనిఫాంలను రెండురోజుల్లో పూర్తి చేయాలన్నారు. పూర్తి చేసిన వాటిని సోమవారం లోగా పాఠశాలలకు




అందజేయా లన్నారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం చర్యలు చేపట్టాలన్నారు. కాలువలను శుభ్రం చేసి, వ్యర్థాలను తొలగించాలన్నారు. శిథిలభవనాలు, ప్రహారీలను గుర్తించి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ ప్రాంతాలు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డేగా పాఠించాలని, నీటికుంటలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్ చేయాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సురక్షితమైన తాగునీటికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలో రిజిస్టర్‌ను ఏర్పాటు చేసి నీటి సరఫరా వివరాలను నమోదు చేయాలని, వాటిని ప్రత్యేకాధికారులు తనిఖీ చేయాలన్నారు. తాగునీటి ట్యాంకులపై మూతలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. సరైన సమాచారం అందుబాటులో ఉంచేలా మొబైల్ యాప్‌తో సోమవారం నుంచి సర్వే నిర్వహిస్తా మన్నారు. ప్రతి గృహానికి కుళాయి తప్పనిసరిగా ఉండాలని, కుళాయిలో సరఫరా అవుతున్న నీటి వివరాలను నమోదు చేయడం జరుగు తుందన్నారు. యాప్ వినియోగంపై పంచాయతీ కార్యదర్శులకు, అంగన్‌వాడి కార్యకర్తలకు అవగాహనను కల్పిస్తామన్నారు. బడిబాట విజయ వంతానికి కృషి చేయాలన్నారు. బాలకార్మికులను గుర్తించి బడుల్లో చేర్చేలా లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండలాధికారి చేస్తున్న తనిఖీలు, పరిశీలనలను ఫోటోలతో సహ నివేదికగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.



## వర్షానికి నిలిచిపోయిన 25వేల టన్నుల బొగ్గు

### లక్ష క్యూబిక్ మీటర్ల ఓసీకి అంతరాయం

### సత్తుపల్లిలో 30 మి.మీటర్ల వర్షం

**సత్తుపల్లి, జూన్ 06, ప్రభాతవార్త:**

సత్తుపల్లిలో బుధవారం రాత్రి కురిసిన వర్షం ప్రభావం మూలంగా జలగం వెంగళరావు మరియు కి ష్టారం ఓపెన్ కాస్టు గనులలో బొగ్గుకు మరియు మట్టి వెలికి తీతకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సత్తుపల్లిలో రాత్రికి రాత్రే కురిసినటువంటి వర్షం 30 మి.మీటర్లు నమోదు కాగా, ఈ అకాల వర్షం మూలంగా పై రెండు ఓసీలలో విపరీతంగా వర్షపు నీరు చేరడంతో 25వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోగా, లక్ష క్యూబిక్ మీటర్ల మట్టికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షం ప్రభావం మూలంగా ఎక్కడి వాహనాలు అక్కడే గనుల్లో నిలిచిపోయాయి. ఓసీలలోకి చేరినటువంటి నీరును పైప్‌ల ద్వారా వెలికి తీయిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు ప్రహల్దాద్, ఎంవి. నర్సింహారావులు తెలిపారు. గురువారం నుండి బొగ్గుకు ఏవిధమైనటువంటి అంతరాయం లేకుండా ఉత్పత్తి జరుగుతున్నట్లు వారు తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు

### -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల ఆశ్రమ పాఠశాలలలో చదువుతున్న గిరిజన విద్యార్థినిలు వేసవి సెలవులు కాగానే ఈ నెల 12వ తేదీన తిరిగి పాఠశాలలకు వస్తున్నందున వారికి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. గురువారం భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిల కొరకు సమకూర్చిన వసతి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. కళాశాల, పాఠశాలల్లోని డార్మెటరి, తరగతి గదులు, టాయిలెట్స్, వాష్‌రూం, విద్యార్థినిలకు సంబంధించిన తరగతి గదులను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ .. ప్రస్తుతం విద్యార్థినిలందరికి సరిపడా మంచాలు ఉండాలని, ఫ్యాన్‌లు, ట్యూబ్‌లైట్లు కొన్ని రూంలలో లేనందున ఆశ్రమ పాఠశాలలకు 25 ఫ్యాన్‌లు, 25 ట్యూబ్‌లైట్స్, డిగ్రీ కళాశాలకు 20 ఫ్యాన్‌లు, 20 ట్యూబ్‌లైట్లు వెంటన సరఫరా చేసి పదవ తేదీలోపు లేని రూంలలో అమర్చాలని, అలాగే డబుల్‌కాట్ మంచాలు కటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, ఇంకా 80 మంచాలు తెప్పించి విద్యార్థినిలందరికి సమకూర్చాలని అన్నారు. కళాశాల పాఠశాలలో అక్కడక్కడ పగుళ్ళు తేలి ఉన్నాయని ప్యాచ్ వర్క్ చేయించాలని, చీమలు రాకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అలాగే తలుపులకు, కిటికీలకు పెయింటింగ్ వేయించి, ప్రతి రూంకు ఆల్ఫాబెట్ల ప్రకారం నెంబర్‌లు వేయించాలని అన్నారు. పనికి రాని వస్తువులు అన్ని డిస్పోజల్ చేయాలని, వెంటిలెటర్స్‌కు కొన్ని చోట్ల మెస్ లేదని శుక్రవారం వరకు వేయించాలని, తరగతి గదులు, గోడలు, వాష్ రూం, టాయిలెట్లకు యాసిడ్, ఫినాయిల్‌తో ప్రతి రోజు శుభ్రం చేయించాలని అన్నారు. పాఠశాల, కళాశాల ఆవరణ చుట్టూ నీరు నిలువ లేకుండా చూడాలని, ప్రతి రోజు బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, ఖాళీగా ఉన్న ప్రదేశాలలో విద్యార్థినిలకు ఉపయోగపడే మొక్కలను నాటించి వాటి సంరక్షణ బాధ్యత సంబంధిత హెచ్.ఎం, వార్డెన్ తీసుకోవాలని అన్నారు. విద్యార్థినిలు పాఠశాలలకు వచ్చే నాటికి ఇంటిని మరిపించేలా సౌకర్యాలు కల్పించామని, సంబంధిత హెచ్.ఎంలు, వార్డెన్‌లు పాఠశాలల్లో విద్యార్థినుల కొరకు సమకూర్చిన వస్తువులు పాడు కాకుండా చూడాలని బాధ్యత మీపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, డిగ్రీ, కింటర్ కళాశాలల వార్డెన్‌లు పార్వతి, లక్ష్మి, పాఠశాల హెచ్ఎం సుభద్ర, రమణ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లందుల ఏసు మృతికి పోలీసులే బాధ్యత వహించాలి

### -ఏసు కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాం

### -వాజేడు వెంకటాపురం ఏరియా కమిటీ కార్యదర్శి శాంత

**చర్ల ప్రభాతవార్త:**

వాజేడు మండలం కొంగాల గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు వంట సరుకు కోసం అడవి వెళ్లి మందుపాతర పేలి చనిపోయిన సంఘటనపై మావోయిస్టు పార్టీ గురువారం లేఖ విడుదల చేశారు. ఏసు కుటుంబానికి తమ సానుభూతి తెలియజేస్తున్నామని మావోయిస్టుని నిర్మూలించేందుకు వెంకటాపురం, వాజేడు ఏరియాలో పోలీసులు కొంత మందిని కొరియర్లుగా మార్చుకొని వేటగాళ్ల రూపంలో అడవిలోకి పంపి తమ సమాచారాన్ని సేకరించి పోలీసులు గ్రేహౌండ్స్ బలగాలతో దాడులకు పాల్పడుతున్నారని, వాజేడు వెంకటాపురం ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పత్రికలకు పంపిన ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 6న వేటగాళ్ల రూపంలో అడవిలోకి వచ్చిన ఇన్ఫార్మర్లు ఇచ్చిన సమాచారం మేరకు గ్రేహౌండ్స్ ఛత్తీస్‌ఘఢ్ పోలీసులు పిట్టపడాలో మా దళంపై దాడి చేసారని అన్నారు. మా సహచరుడు అన్నె సంతోష్(సాగర్) మనీరామ్ లక్ష్మణ్‌లు అమరులయ్యారని అన్నారు. మా ఆత్మ రక్షణ కోసం ఎత్తైన అడవులు, కొండల్లో బూబీట్రాప్ ఏర్పాటు చేసామని, ఆ ప్రాంతాలకు ప్రజలను వెళ్లవద్దని చెప్పామని, ప్రజలు ఎవ్వరూ ఆ ప్రాంతాలకు వెళ్లడం లేదన్నారు. కానీ మా సమాచారం సేకరించేందుకు ఇన్ఫార్మర్లను వేటగాళ్ల రూపంలో అడవిలోకి పంపుతున్నారని, పోలీసులు వచ్చే దారులను క్లియర్ చెయ్యడానికి వాళ్లను ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఇల్లుందుల ఏసును పోలీసులే పంపారని, అతను మరణించిన తర్వాత ఈ ఘటనకు బాధ్యత వహించాల్సిన పోలీసులు తప్పుకొని మావోయిస్టు పార్టీపై తోసే ప్రయత్నం చేస్తున్నారి, ఈ ఘటనకు పోలీసులే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఈ ఘటనను సాకుగా చూపి అస్బ్ల కుటుంబాలను తమకు అనుకూలంగా పనిచేసే కొంతమంది యువకులతో ధర్నాలు చేయిస్తున్నారని విమర్శించారు. కాగా శాంత పేరిన వెలువడిన లేఖతో మన్యం ప్రాంతంలో అలజడి నెలకొంది.

## ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ నిఘా

### అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు

### ట్రాఫిక్ అంతరాయం కలగొద్దు

### పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

### జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

**క్రైం ఖమ్మం, జూన్ 6, ప్రభాతవార్త:**



ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఈ నెల తొమ్మిదో తేదిన నిర్వహించ తలపెట్టిన గ్రూప్‌వన్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీగా నిఘా ఏర్పాటు చేస్తామని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు. గురువారం పోలీస్ కమీషనరేట్ నుంచి పరీక్షలకు సంబంధించిన వివరాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాటా ్లడుతూ ఉదయం 6గంటల నుంచి ఉదయం సాయంత్రం 6.00 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఐదుగురు మించి గుంపులు గుంపులుగా ఉండరాదని తెలిపారు. పోలీస్ ఆదేశాలు పురస్కరించుకొని పరీక్షలు జరిగే ప్రాంతాల్లో సభలో సమావేశాలు, ర్యాలీలు మైకులు డీజేలు ఊరేగింపులు ధర్నాలు ప్రచారాలు నిర్వహించరాదని వివరించారు. పరీక్షా సమయంలో పరిసరాల్లో ఇంటర్నేట్ సెంటర్లు జిరాక్స్ స్టేషనరీ షాపులు మూసివేయాలని వివరించారు. ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 9వ తేదిన 52 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమయంలో వివిధ వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశామని పరిసరప్రాంతాల్లో పెట్రోలింగ్ పార్టీలు నియమించామన్నారు. ఈ నేపథ్యంలో ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత నిఘా నియమించామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో బందోబస్తులో ఉన్న పోలీసులు సమాచారాన్ని సేకరించాలని కోరారు.

## రిటైర్డ్ డిసిఎంఎస్ మేనేజర్‌కు నివాళుర్పించిన బాలసాని

**కార్పొరేషన్, జూన్ 6, ప్రభాతవార్త:**

ఖమ్మంలోని సహకారనగర్ నందు నివాసం ఉంటున్న మాజీ డిసిఎంఎస్ మేనేజర్ ఉడుగు భద్రయ్య(87) పరమపదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, వడ్డె



బోయిన నరసింహారావు, కోసూరి రమేష్‌గౌడ్, వాలబోయిన వెంకటేశ్వర్లు, ఉడుగు రమేష్, వడ్డె బోయిన శ్రీనివాసరావు, కృష్ణారావు తదితరులు వారి స్వగృహానికి వెళ్లి పార్ధీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.